

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

## హైదరాబాదీ వైద్యుడికి బ్రిటన్‌లో అత్యున్నత గౌరవం



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 163 | శుక్రవారం 19 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

## పెట్రో ధరల తగ్గింపుపై ఆశలు.. ఇప్పుడే కుదరదంటున్న కేంద్రం!

- తగ్గిన పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- దీంతో దిగొచ్చిన ముడి చమురు ధరలు
- రిటైల్ ధరలూ తగ్గుతాయని ప్రజల ఆశాభావం
- వెంటనే సాధ్యం కాదన్న సురేశ్ గోపీ
- ముడి చమురు సరఫరాలో ఇంకా ఇబ్బందులు
- అవి సద్దుమణిగాకే ఇంధన ధరల్లో సవరణకు అవకాశం

2లో



## భారత్‌కు రెడ్ కార్పెట్ ఎందుకు?

# జీ7లో సభ్యత్వం లేదు..

2లో

- గ్లోబల్ సౌత్ గొంతుకగా భారత్‌కు గుర్తింపు
- ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి
- చైనాకు చెక్ పెట్టగలిగే వ్యూహాత్మక భాగస్వామిగా భారత్‌కు గుర్తింపు
- వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర
- స్వతంత్ర విదేశాంగ విధానంతో ప్రత్యేకత

ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలపై పశ్చిమ దేశాలదే పైచేయి ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీ7లో సభ్యదేశం కాకపోయినా.. భారత్‌కు ప్రతి ఏడాది ప్రత్యేక ఆహ్వానం అందడం వెనుక ఇదే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరగడంతో జీ7 దేశాలు కూడా మనదేశ అభిప్రాయాన్ని విస్మరించలేని పరిస్థితి ఏర్పడింది. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ కలిసి జీ7 కూటమిగా ఉన్నాయి. ఈ దేశాలే ప్రపంచంలోని సంపన్న ఆర్థిక వ్యవస్థలుగా గుర్తింపు పొందాయి. అయితే వాతావరణ మార్పులు, ఆర్థిక



## వెన్నుపోటు రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య



- కులాల మధ్య తగవులు పెట్టడం ఆయనకే చెల్లింది
- హోంమంత్రి అనితపై గుడివాడ వ్యాఖ్యలు దారుణం
- మాజీమంత్రి సోమిరెడ్డి ఘాటు విమర్శలు

2లో

# తీర ప్రాంతాల్లో హరిత వలయాలు..



- అటవీ, పర్యాటక ఉన్నతాధికారులతో పవన్ సమీక్షా సమావేశం
- గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్
- స్థానిక ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచన

## 'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష

2లో

## మూడొంతుల మెజార్టీ దిశగా ఎన్‌డీయే?

## ప్రతిపక్ష పార్టీల్లో కలకలం..!



- బెంగాల్‌లో తృణమూల్ ఎంపీల తిరుగుబాటు ప్రచారం
- శివసేన(యూబీటీ)లో ఆరుగురు ఎంపీల ప్రత్యేక గ్రూపు
- సమాజ్‌వాదీ పార్టీలో చీలిక వస్తుందంటూ ఊహాగానాలు
- డీఎంకే-కాంగ్రెస్ సంబంధాలపై రాజకీయ చర్చ
- లోక్‌సభలో ఎన్‌డీఏ బలం ప్రస్తుతం 293
- రాజ్యసభలోనూ అధికార కూటమి బలం పెరిగే అవకాశాలు

2లో

## రఘురామ కస్టోడియల్

# టార్చర్ కేసు

2లో

- సునీల్ కుమార్ బెయిల్ పిటిషన్ విచారణ
- ఎప్పటిలోగా లొంగిపోతారో చెప్పాలన్న హైకోర్టు
- విచారణ నేటికి వాయిదా వేసిన కోర్టు

ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పార్లమెంట్ సభ్యుడిపై కస్టోడియల్ టార్చర్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఐపీఎస్ అధికారికి ముందస్తు బెయిల్ రక్షణగా మారకూడదని స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భంగా న్యాయస్థానం పిటిషనర్‌ను ఉద్దేశించి 'ఎప్పటిలోగా సరెండర్ అవుతారని



ప్రశ్నించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధిపై కస్టోడియల్ టార్చర్ ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొంది. పార్లమెంట్‌పై దాడి చేసిన వ్యక్తులకు,

## ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి



2లో

**పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరి ప్రదర్శించాలి**

**అనాథ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు**

**విద్యాశృాఖ అధికారలుతో సమీక్షలో లోకేశ్**

ప్రైవేట్, అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసర నిబంధనలు తొలగించాలని విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను బోర్డులపై, పబ్లిక్ డొమైన్‌లో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. అనాథ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకం ప్రయోజనాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. గార్డియన్లు లేని పిల్లలకు జిల్లా కలెక్టర్ ద్వారా నిధుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసే విధానంపై ఆలోచన చేయాలన్నారు. ఇకపోతూ పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే నంబర్-1గా

## 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు

# ఏపీలో చోటులేదు

**రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సుమారు 30 వేల ఉద్యోగాలు రానున్నాయని అంచనా**

**పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతికి చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

**ఇథనాల్, సెమీ కండక్టర్ల పరిశ్రమలను ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం**

**ప్రాజెక్టులు ప్రారంభించాకే ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి లోకేశ్ స్పష్టీకరణ**



పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు చేరేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన 18వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ. 30,515 కోట్ల విలువైన 50 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో 29,677 ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన కేవలం ధనికులకే సాధ్యమనే భావనను తొలగించి, సామాన్యులు కూడా పారిశ్రామికవేత్తలుగా

## పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యం



**ఇప్పటికే 15.54 లక్షల ఇళ్ల మంజూరు**

**మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు..

**ఐపీఎస్ సునీల్ నాయక్ పై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**



## రైతు ఆత్మహత్యలు పట్టవు.. బీచ్‌ల్లో బార్లపైనే శ్రద్ధ:



రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్న శ్రీకాంత్ రెడ్డి

ఎరువుల సరఫరాపై ఎలాంటి ముందస్తు ప్లాన్ కూడా వేసుకోలేదని విమర్శ

వైఎస్ ప్రాజెక్టుల వల్లే రాయలసీమ రైతులు నిలబడ్డారని వ్యాఖ్య

2లో

# తీర ప్రాంతాల్లో హరిత వలయాలు..

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడుకుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా... ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతాన్ని అటు టూరిజం పరంగా, ఇటు పర్యావరణ పరంగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళుతోంది.ఏపీ కోస్తా తీరాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడమే కాకుండా, పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'ను విస్తరించేందుకు డిప్యూటీ పవన్ కల్యాణ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా ఈరోజు సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తీర ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటి, హరిత వలయాలను (గ్రీన్ జోన్స్) ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చని, తుపానుల తీవ్రతను తగ్గించవచ్చని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్ట్‌లో కేవలం ప్రభుత్వానిదే కాకుండా స్థానిక ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో సామాజిక అడవుల (రాశీఎఖ్రీ ఖీశీతీవర్‌తీఎ) పెంపకానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులకు స్పష్టం చేశారు.

## మూడొంతుల మెజార్టీ దిశగా ఎన్‌డీయే? ప్రతిపక్ష పార్టీల్లో కలకలం..!

లోక్‌సభలో పూర్తి ఆధిపత్యం సాధించాలన్న లక్ష్యంతో ఉన్న ఎన్‌డీయేకు ప్రతిపక్ష పార్టీల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు కలిసి వస్తున్నాయా? ఇటీవల వివిధ రాష్ట్రాల్లో కనిపిస్తున్న తిరుగుబాట్లు, పార్టీ ఫిరాయింపులు, విలీనాల చర్చలు చూస్తే అలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యాంగ సవరణలకు అవసరమైన మూడొంతుల మెజార్టీ (362 ఎంపీలు) సాధించే దిశగా అధికార కూటమి క్రమంగా ముందుకు వెళ్తోందన్న చర్చ జోరందుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి కీలక రాష్ట్రాల్లో బీజేపీ ఆశించిన ఫలితాలు రాలేదు. దీంతో బీజేపీ సొంతంగా 240 స్థానాలకే పరిమితమైంది. ఎన్‌డీయే బలం 293కు చేరినా, మూడొంతుల మెజార్టీకి అవసరమైన సంఖ్యకు ఇంకా దూరంగానే నిలిచింది. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

**బెంగాల్‌లో తిరుగుబాటు** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన కొందరు ఎంపీలు పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో 20 మంది ఎంపీలు విడిపోయి కొత్త రాజకీయ వేదికలో చేరే అవకాశాలపై చర్చ నడుస్తోంది. ఈ వర్గం ఎన్‌డీయేకు మద్దతు ఇచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అదే జరిగితే అధికార కూటమి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**మహారాష్ట్రలో శివసేన(యూబీటీ)కు షాక్** మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన(యూబీటీ)లోనూ సంక్షోభం నెలకొంది. పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ సభ్యులు ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని స్పీకర్‌కు లేఖ రాయడం కలకలం రేపింది. దీనిపై స్పందించిన పార్టీ నేత సంజయ్ రౌత్.. ఎంపీలను కొనుగోలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఒక్కో ఎంపీకి భారీ మొత్తాలు ఆఫర్ చేశారని కూడా వ్యాఖ్యానించారు. ఈ తిరుగుబాటు నేతలు ఎన్‌డీయేకు దగ్గరవుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**ఉత్తరప్రదేశ్‌లోనూ ఊహాగానాలు** ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీలో చీలిక వస్తుందంటూ ప్రచారం సాగుతోంది. రాష్ట్ర మంత్రి ఓం ప్రకాశ్ రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలు దీనికి మరింత ఊతమిచ్చాయి. అయితే ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఈ ప్రచారాన్ని ఖండించారు. పార్టీ ఐక్యంగానే ఉందని స్పష్టం చేశారు.

**తమిళనాడులో కొత్త లెక్కలు** తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ సంబంధాల్లో దూరం పెరుగుతోందన్న వార్తలు కూడా రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఈ పరిస్థితిని బీజేపీ అవకాశంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై డీఎంకే అధికారికంగా స్పందించలేదు.

**రాజ్యసభలోనూ మారుతున్న సమీకరణాలు** లోక్‌సభతో పాటు రాజ్యసభలోనూ ఎన్‌డీయే బలం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా ఎన్నికల తర్వాత అధికార కూటమి సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా. బెంగాల్‌లో ఖాళీ అయిన కొన్ని స్థానాలు కూడా బీజేపీ ఖాతాలో పడే అవకాశం ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఇవన్నీ రాజకీయ చర్చల దశలోనే ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల్లో అసంతృప్తి, తిరుగుబాట్లు నిజంగా ఎన్‌డీయేకు సంఖ్యాబలం పెంచుతాయా? లేక ఇవి కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులను డిస్‌ప్లే చేయాలి

ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. గురువారం విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మెగా పీటీఎం నాటికి విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీని పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. 430 కేజీబీవీల్లో 1.06 లక్షల మంది బాలికలకు బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2.03 లక్షల మంది విద్యార్థులకు కిట్ల పంపిణీ చేయాలన్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయని లోకేశ్ వెల్లడించారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి, పోలవరం ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాజరు 95 శాతానికి తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో, పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యాథ్స్, సైన్స్, తెలుగులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగును విస్మరించొద్దని ఉపాధ్యాయులకు మంత్రి సూచనలు చేశారు. బ్రిడ్జ్ కోర్సు మెటీరియల్ సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు.

## పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యం

కూటమి ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 15.54 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.సీఎం చంద్రబాబు ఎప్పుడూ పేదల గృహ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. అదే విధానాన్ని ఇప్పుడు మరింత వేగంగా అమలు చేస్తున్నామని వివరించారు. రెండేళ్ల గృహనిర్మాణ శాఖ ప్రగతిపై మంత్రి కొలుసు పార్థసారధి మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు సరైన స్థాయిలో విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. వివిధ దశల్లో ఉన్న దాదాపు 4 లక్షల ఇళ్ల ప్రాజెక్టులు రద్దు చేశారని ప్రస్తావించారు. జగన్ హయాంలో నిలిపివేసిన గృహ నిర్మాణాలను తిరిగి ప్రారంభించి, ఇప్పటికే 4.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు తాళాలు అందించినట్లు మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అదేవిధంగా మిగిలిన 4.14 లక్షల ఇళ్లను కూడా పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. గృహ నిర్మాణ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి దాన్ని రెండేళ్లు పొడిగించినట్లు స్పష్టం చేశారు.

# రైతు ఆత్మహత్యలు పట్టవు.. బీచ్‌ల్లో బార్లపైనే శ్రద్ధ:

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో సంక్షోభం నెలకొందని, రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందంటూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, ప్రభుత్వం మాత్రం టూరిజం పేరుతో బీచ్‌ల్లో బార్లు పెట్టడంపైనే శ్రద్ధ చూపిస్తోందంటూ మండిపడ్డారు.అన్నపూర్ణగా పేరొందిన ఏపీలో ఇవాళ రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు తనువు చాలించాల్సి వస్తోందని.. అయినా ప్రభుత్వానికి వారి గురించి మాట్లాడే తీరిక లేదన్నారు. గత ఏడాది రైతులు ఎరువులు, విత్తనాలు దొరక్క అల్లాడిపోయారని... అయినప్పటికీ, ఈ ఏడాది కూడా ప్రభుత్వం ఎరువుల సరఫరాపై ఎలాంటి ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోలేదని ఆరోపించారు. రాయలసీమను 'హార్టికల్చర్ హబ్' చేస్తామని నమ్మించిన చంద్రబాబు... ఇప్పుడు తోతాపురి మామిడి రైతులను కూడా పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కార్పొరేట్ రంగానికి రెడ్ కార్పెట్ పరుస్తూ... 65 శాతం ఉన్న వ్యవసాయ రంగాన్ని నట్టేట ముంచుతున్నారని విమర్శించారు.వైఎస్సార్ హయాంలో తెచ్చిన ప్రాజెక్టుల వల్లే రాయలసీమ రైతులు నిలబడ్డారని, ఆ తర్వాత జగన్ ప్రభుత్వం రూ.1,700 కోట్లు ఖర్చు చేసి రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం మంచి పనులు చేయడం పక్కనబెట్టి, నిత్యం జగన్ మీద విషం చిమ్మడం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ రౌడీ షీటర్ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారంపై ఆయన మాట్లాడుతూ... పోలీసులు సాయికృష్ణని లాకప్‌లో చంపేసి, కనీసం ఆ తల్లికి డెడ్ బాడీ కూడా ఇవ్వకుండా దాచేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రభుత్వం కులాల ప్రస్తావన తెస్తోందని, నిలదీసిన వారి సోషల్ మీడియా అకౌంట్లను బ్లాక్ చేస్తూ అణచివేతకు పాల్పడుతోందని మండిపడ్డారు.

## 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదు

ఎదిగేందుకు అనువైన వాతావరణం సృష్టించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. ఈ ఫలాలు పేద, మధ్య తరగతికి ఉద్యోగాల రూపంలోనే కాకుండా, వారు కూడా కంపెనీలు స్థాపించేలా ప్రోత్సహించాలి. స్టార్టప్‌లకు పెద్దపీట వేయాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ (ఆర్టీఐహెచ్) సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు ఆకర్షించాలి" అని దిశానిర్దేశం చేశారు.

ప్రాజెక్టులకు అనుమతులు పొందాక వెంటనే పనులు ప్రారంభించని సంస్థల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదని హెచ్చరించారు.

**ఇథనాల్, సెమీ కండక్టర్లకు పెద్దపీట** ఇథనాల్ ఆధారిత ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలని, దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఇంధన దిగుమతుల భారం తగ్గుతుందని సీఎం అన్నారు. 40 శాతం ఇథనాల్ బ్లెండింగ్‌కు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా, సెమీ కండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, లీథియం అయాన్, ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీల ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఆదేశించారు. రైతుల కోసం ప్రత్యేకంగా మైక్రో ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయాలని, దీనివల్ల రైతులకు తక్కువ ధరకే పరికరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

**పర్యాటకం, మౌలిక వసతులపై దృష్టి** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, హార్సిలీ హిల్స్‌లో మంచి రిసార్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. పురాతన స్వర్ణగిరిగా పేరున్న జొన్నగిరి గోల్డ్ మైన్ ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాల వద్ద కార్మికులకు అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు చేపట్టాలని, ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను ఆటోమేషన్ చేసి రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ తయారీ కేంద్రాన్ని వేగంగా పూర్తి చేయాలని, బెంగళూరు-పుట్టపర్తిని ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్‌గా మార్చాలని ఆదేశించారు.

**ప్రాజెక్టులు ప్రారంభించాకే ప్రోత్సాహకాలు: మంత్రి లోకేశ్**ఈ సమావేశంలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక సూచనలు చేశారు. భూ కేటాయింపులు పొందిన కంపెనీలు ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాతే ప్రోత్సాహకాలు, రాయితీలు అమలు చేయాలని స్పష్టం చేశారు. "ప్రాజెక్టులు వేగంగా ప్రారంభమైతేనే జీఎస్టీ రూపంలో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. అప్పుడు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసంగా ఉంటుంది" అని అభిప్రాయపడ్డారు. స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని, ఆంధ్రా యూనివర్సిటీలో రేర్ ఎర్త్ మినరల్స్‌పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు..

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి నిందితుడిగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. ఘాటు వ్యాఖ్యలు చేసింది.విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "దేశ సర్వోన్నత చట్టసభ అయిన పార్లమెంట్‌పై దాడి చేసిన వ్యక్తులకు.. అదే పార్లమెంట్‌లో సభ్యుడిగా (ఎంపీగా) ఉన్న వ్యక్తిని కస్టడీలోకి తీసుకుని థర్డ్ డిగ్రీతో దారుణంగా వేధించిన వారికి మధ్య పెద్ద తేడా ఏముంది?" అని జడ్జి సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ప్రజాప్రతినిధిపై కస్టోడియల్ టార్చర్ ఆరోపణలు రావడం అత్యంత తీవ్రమైన విషయమని కోర్టు పేర్కొంది. ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి అయి ఉండి... ఇలాంటి అరాచక సంఘటనల్లో భాగస్వామి కాకుండా తనను తాను నియంత్రించుకోవాల్సిన కనీస బాధ్యత లేదా అని నిలదీసింది.ఎంపీ రఘురామకృష్ణంరాజును వేధింపులకు గురిచేయబోతున్నారనే విషయం సునీల్ కుమార్ నాయక్ కు ముందే తెలుసని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆయన కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా ఆధారాలు కనిపిస్తున్నాయని కోర్టు స్పష్టం చేసింది.ఒక ఎంపీపై కస్టోడియల్ టార్చర్ వంటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి ముందస్తు బెయిల్ రక్షణగా మారకూడదని కోర్టు తేల్చిచెప్పింది. సునీల్ కుమార్ నాయక్ తరఫు లాయర్‌ను ఉద్దేశించి 'మీ క్లయింట్ ఎప్పటిలోగా పోలీసుల ఎదుట సరెండర్ అవుతారు?' అని ప్రశ్నించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొనసాగిస్తారా? లేక చట్టాన్ని గౌరవించి స్వచ్ఛందంగా వెళ్లి లొంగిపోతారా? అనేది తేల్చుకోవాలని ఆదేశించింది. హైకోర్టు వ్యాఖ్యలపై పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ... కోర్టు అడిగిన ప్రశ్నలపై తమ క్లయింట్ తో సంప్రదించి తదుపరి నిర్ణయాన్ని న్యాయస్థానానికి తెలియజేస్తామని చెప్పారు. కేసుకు సంబంధించిన మరికొన్ని కీలక అంశాలను కోర్టు ముందు ఉంచుతామని కోరారు. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎలాంటి తుది తీర్పు ఇవ్వకుండా, హైకోర్టు ఈ కేసు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు . జూన్ 21న జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు ప్రకటించారు . పరీక్షా రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నీట్ పరీక్ష కోసం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక మార్పులను ప్రకటించింది. ఎగ్జామ్ ను మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విద్యార్థులకు అనుకూలంగా మార్చేందుకు ఎన్టీఏ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ ఈసారి ఎగ్జామ్ టైంను 195 నిమిషాలకు పెంచారు.

# జీ7లో సభ్యత్వం లేదు..

సంక్షోభాలు, భద్రతా సవాళ్లు, సరఫరా వ్యవస్థల వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే సమయంలో భారత్‌ను కూడా చర్చల్లో భాగస్వామి చేస్తున్నాయి.

**గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుక** ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు అంతర్జాతీయ వేదికలపై తగిన స్థాయిలో ప్రతిబింబించడం లేదనే భావన చాలాకాలంగా ఉంది. ఈ దేశాల తరఫున బలంగా మాట్లాడుతున్న దేశంగా భారత్ ఎదిగింది. అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వారధిగా వ్యవహరిస్తోంది. అందుకే ప్రపంచ స్థాయి విధానాలు విజయవంతం కావాలంటే భారత్ వంటి దేశాల సహకారం అవసరమని జీ7 దేశాలు భావిస్తున్నాయి.

**భారీ మార్కెట్‌గా భారత్**140 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ రంగం, సాంకేతిక రంగాల్లో వేగంగా ఎదుగుతోంది. సరఫరా వ్యవస్థలను విస్తరించాలనుకుంటున్న పలు దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారింది. ప్రపంచ ఆర్థిక స్థిరత్వంలోనూ భారత్ పాత్ర రోజురోజుకూ పెరుగుతోంది. అందుకే జీ7 దేశాలు భారత్‌తో ఆర్థిక సహకారానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

**చైనా ప్రభావానికి చెక్** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతుండటం పలు దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తున్నారు. భౌగోళిక స్థానం, సైనిక సామర్థ్యం, ఆర్థిక బలం కారణంగా ఆసియాలో 'పవర్ బ్యాలెన్స్'ను కాపాడగల దేశంగా భారత్‌ను చూస్తున్నారు.

**వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర**ప్రపంచ వాతావరణ లక్ష్యాలు సాధించాలంటే 140 కోట్ల జనాభా ఉన్న భారత భాగస్వామ్యం తప్పనిసరి. పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ భారీ పెట్టుబడులు పెడుతోంది. అంతర్జాతీయ సౌర కూటమి వంటి కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోంది. అందుకే వాతావరణ మార్పులపై జరిగే ప్రతి కీలక చర్చలో భారత్‌కు ప్రత్యేక స్థానం లభిస్తోంది.

**స్వతంత్ర విదేశాంగ విధానం** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతల వంటి అంశాల్లో భారత్ తన స్వతంత్ర వైఖరిని కొనసాగిస్తోంది. ఏ ఒక్క కూటమికీ పూర్తిగా అనుకూలంగా కాకుండా, చర్చలు, దౌత్య పరిష్కారాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ విధానం వల్లే వివిధ దేశాలతో సమాన సంబంధాలు కొనసాగించగలుగుతోంది.

**నామమాత్రం కాదు** జీ7 సమావేశాల్లో భారత్ పాల్గొనడం ఇప్పుడు కేవలం ఆహ్వానిత దేశం హోదాకు మాత్రమే పరిమితం కావడం లేదు. డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆహార భద్రత, సాంకేతికత, అభివృద్ధి వంటి అంశాలపై తన ఆలోచనలు, పరిష్కారాలను ప్రపంచానికి సూచిస్తోంది.

## పెట్రో ధరల తగ్గింపుపై ఆశలు.. ఇప్పుడే కుదరదంటున్న కేంద్రం!

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గవని కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ స్పష్టం చేశారు. ఇంధన ధరల నిర్ణయంలో ముడిచమురు ధరలతో పాటు రవాణా, సరఫరా, మార్కెట్ పరిస్థితుల వంటి అంశాలు ప్రభావం చూపుతాయని తెలిపారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన ముడిచమురు భారత్‌కు చేరేందుకు సమయం పడుతుందని సురేశ్ గోపీ చెప్పారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రద్దీ ఎక్కువగా ఉండటంతో సరఫరా ప్రక్రియ సాధారణ స్థితికి రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల అంతర్జాతీయ ధరలు తగ్గిన వెంటనే దేశీయ ఇంధన ధరలను తగ్గించడం సాధ్యం కాదన్నారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇటీవల గ్లోబల్ ఇంధన మార్కెట్లలో తీవ్ర ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయని మంత్రి తెలిపారు. ముడిచమురు ధరల పెరుగుదల ప్రభావం పూర్తిగా వినియోగదారులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం గణనీయమైన భారం భరించిందన్నారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు.ఇంధన ధరలు పెరిగిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నులను తగ్గించి ఆదాయాన్ని వదులుకోలేదని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ సంస్థలు కూడా ఆర్థికంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గే దిశగా దౌత్యపరమైన ప్రయత్నాలు ముందుకు సాగడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 78 డాలర్లకు చేరగా డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 75 డాలర్ల స్థాయికి దిగివచ్చింది. అయితే ఈ తగ్గుదల ప్రభావం దేశీయ ఇంధన ధరలపై కనిపించాలంటే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## వెన్నుపోటు రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

వెన్నుపోటు పేరుతో ర్యాలీలు నిర్వహిస్తున్న జగన్ ముందుగా తన రాజకీయ చరిత్రను చూసుకోవాలని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మద్యనిషేధం సహా అన్ని హామీలు విస్మరించిన జగన్‌కు, కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు పారనివ్వకపోవడంతో కులాల మధ్య తగవులు పెట్టేందుకు సిద్ధమయ్యాడని ఆరోపించారు.జగన్‌కు దమ్మూధైర్యం ఉంటే డీఎస్సీలో అక్రమాలపై ఆధారాలతో చర్చకు రావాలని లోకేశ్ చేసిన సవాల్ స్వీకరించాలన్నారు. రొయ్యల ఫీడ్ కంపెనీలకు జగన్ కులం ఆపాదించడం సిగ్గుచేటన్నారు. అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారనే విజ్ఞత మరిచి గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. అమర్నాథ్ వ్యాఖ్యలపై జగన్ రాష్ట్ర మహిళలకు, హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని కూడా వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్ అని విమర్శించారు. రాష్ట్రంలో సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని, ఏదైనా సంఘటన జరిగితే.. దానికి కులం రంగు పులిమి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడమనేది జగన్ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కుల చిచ్చులో భాగంగానే గుడివాడ అమర్నాథ్ హోం మంత్రి అనితపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. అనితకు గుడివాడ అమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత మహిళ అనిత హోంమంత్రిగా ఎదగడాన్ని సహించడం లేదన్నారు. మహిళల పట్ల జగన్‌కు, గొడ్డలి పార్టీ నేతలకు ఉన్న గౌరవం ఏపాటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందని పేర్కొన్నారు. హోం మంత్రి అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమన్నారు. మహిళా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తిత్వ హననానికి దిగడం వైసీపీ సంస్కృతికి నిదర్శమని అన్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడలేని వారు వ్యక్తిగత దూషణలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

ఒక పార్లమెంట్ సభ్యుడిని కస్టడీలో వేధించిన వారికి మధ్య పెద్ద తేడా లేదని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సంఘటనల్లో పాల్గొనకుండా ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి తనను తాను నియంత్రించుకోవాల్సిన బాధ్యత ఉందని వ్యాఖ్యానించింది. ఎంపీని వేధింపులకు గురిచేయబోతున్నారని సునీల్ కుమార్ నాయక్‌కు ముందే తెలుసునని హైకోర్టు తెలిపింది. ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయన కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని పేర్కొంది. అందువల్ల ఆయన స్వచ్ఛందంగా వెళ్లి పోలీసుల ఎదుట సరెండర్ కావడం మంచిదని సూచించింది. ముందస్తు బెయిల్ కోరుతూ కొనసాగాలా, లేక సరెండర్ అయ్యే మార్గాన్ని ఎంచుకోవాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుని కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. సునీల్ కుమార్ నాయక్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, పిటిషనర్‌తో సంప్రదించి తదుపరి నిర్ణయాన్ని హైకోర్టుకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి కోర్టు ముందు తమ వాదనలు వినిపిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోకుండా, కేసు విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో సునీల్ కుమార్ నాయక్ తరఫు నిర్ణయం, కోర్టు పరిశీలనలు కీలకంగా మారనున్నాయి.

నంది పత్రిక
శుక్రవారం 19 - 06 -2026

# ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగా ఎంతో అవసరం




**ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**
**'యోగాంధ్ర 2026'లో భాగంగా**
**కర్నూలు క్యాంపులో ఘనంగా**
**యోగా దినోత్సవం**
**పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి,**
**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**నంది పత్రిక కల్లూరు** యోగా అనేది కేవలం ఒక వ్యాయామం మాత్రమే కాదని, అది ఒక సంపూర్ణ జీవిత విధానమని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం 'యోగాంధ్ర 2026' కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని ఎస్ఏపీ (హ్యూ) క్యాంపు మైదానంలో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అధికారులతో కలిసి ఆమె యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా" అనే అద్భుతమైన సందేశంతో యోగా ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేకమంది హైపర్‌టెన్షన్ (రక్తపోటు), మధుమేహం (షుగర్) వంటి వ్యాధుల బారిన పడుతున్నారని, వాటిని సమర్థవంతంగా నివారించడంలో యోగా ఎంతో అద్భుతంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వినూత్న కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, నగర మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు తదితర ఉన్నతాధికారులు పాల్గొని యోగాసనాలు వేశారు. యోగాను నిత్య జీవితంలో అలవరచుకోవడం ద్వారా ఒత్తిడి లేని సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.



## దివ్య చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి..

**ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు జిల్లా ఎస్. పి. నచికత్ విశ్వనాథ్ హెచ్చరిక.**



**వైయస్సార్ కడప, బ్యూరో చీఫ్ జూన్ 18. నంది పత్రిక:** దివ్య చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం వాహన తనిఖీలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 112 కేసులు నమోదు చేసి, రూ 31,710 జరినామ విధించడం జరిగింది. జిల్లా ఎస్పీ వారు తెలియజేశారు. ద్విచక్ర వాహనాలు దారు నడిపేవారు ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించాలని. కార్లు వెళ్లేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, రాంగ్ గ్రూప్ డ్రైవింగ్ ప్రమాదకరమై, రాంగ్ గ్రూప్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## భూమి రెడ్డి చంద్రఓబుల్ రెడ్డి (40) కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన రెడ్యం.



**కాజీపేట మండలం, బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** ఖాజీపేట మండలం, కొమ్మలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నేత భూమి రెడ్డి లక్ష్మి రెడ్డి కుమారుడు భూమి రెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. ఆరోజు అందుబాటులో లేని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి గురువారం కొమ్మలూరు లోని భూమి రెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వారి తండ్రి భూమిరెడ్డి లక్ష్మిరెడ్డి, తల్లి శ్రీమతి భూమిరెడ్డి వెంకటసుబ్బమ్మ, చిన్నాన్న భూమిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, తమ్ముడు భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, వారి పిల్లలను పరామర్శించి... జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భూమి రెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి చిన్న వయసులో మరణించడం, వారి కుమారుడు, కుమార్తె అతి చిన్న వయసులో ఉండడం అత్యంత బాధాకరమని రెడ్యం ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు కొమ్మలూరు మాజీ సర్పంచ్ పోతుల ఆదినారాయణ రెడ్డి, వైయస్సార్ సిపి జిల్లా బీసీ విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపి మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణ, కాటయ్య గారి నాగ సుబ్బారెడ్డి, పోతుల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి వర్ధిరెడ్డి గంగమ్మ (90) మృతికి రెడ్యం సంతాపం.



**నంది పత్రిక ప్రతినిది ఖాజీపేట** ఖాజీపేట మండలం, తిరుమల దిన్నే పంచాయతీ, గుత్తి కొట్టాలు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేతవర్ధిరెడ్డి వేమారెడ్డి పెద్దమ్మ శ్రీమతి వర్ధిరెడ్డి గంగమ్మ అనారోగ్యంతో, వయో భారంతంతో మృతి చెందారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి గురువారం ఉదయం గుత్తి కొట్టాలు లోని వారి స్వగృహంలో గంగమ్మ మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. వేమారెడ్డిని పరామర్శించి జరిగిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. గంగమ్మ గ్రామంలో ఉన్న దేవాలయానికి ఆర్థికంగా సహాయం చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు వైయస్సార్ సిపి జిల్లా బిసి విభాగం జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపి మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణ, వైయస్సార్ సిపి మిడుతూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు తప్పెట చంద్ర, తుడుమల దిన్నే గ్రామ కమిటీ అధ్యక్షుడు సానేపల్లె సుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేతలు ఏనుగు రామకృష్ణారెడ్డి, కాటయ్య గారి నాగ సుబ్బారెడ్డి, కోనా వెంకట సుబ్బారెడ్డి,వర్ధిరెడ్డి రామచంద్రారెడ్డి, కోనా కొండారెడ్డి, బొంత నాగ సుబ్బారెడ్డి, నల్లపురెడ్డి నాగ సుబ్బారెడ్డి, పోచం రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మాజీ ముఖ్య సలహాదారు, వైయస్సార్ సిపి రాష్ట్ర నేత, మా సమీప బంధువు...



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** ఇరగం రెడ్డి తిరుపేల రెడ్డి, శ్రీమతి ఇరగంరెడ్డి వీరమ్మ 62వ వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న రెడ్యం. ఇరగం రెడ్డి తిరుపేల రెడ్డి దంపతులకు పూలమాలలు మార్పించి ఆనందాన్ని పంచుకున్న రెడ్యం.దువ్వూరు మండలం, పుల్లారెడ్డి పేటకు చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ మాజీ ముఖ్య సలహాదారు. వైయస్సార్ సిపి రాష్ట్ర నేత ఇరగం రెడ్డి తిరుపేల రెడ్డి, శ్రీమతి ఇరగం రెడ్డి వీరమ్మ 62వ వివాహ వార్షికోత్సవం పుల్లారెడ్డిపేటలోని వారి స్వగృహంలో గురువారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. ఇరగం రెడ్డి కుటుంబం పిలుపుమేరకు వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి హాజరై తిరుపేల రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇరగం రెడ్డి తిరుపేల రెడ్డి దంపతులకు వారితోనే పూలమాలలు మార్పించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. వారి కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా పలకరించారు.

# దివ్యాంగునికి పెన్షన్ 15 వేలు ఇవ్వాలి.

**స్ఫూర్తి దివ్యాంగుల సేవా సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలెటి.**



**బేతంచెర్ల జూన్ 18 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణము లోని తాశిల్ పేట కాలనీకి చెందిన కుమ్మరి సురేష్ పోలియో వ్యాధితో ప్రమాద వశాత్తు క్రిందపడి, పూర్తిగా మంచానికే పరిమిత మైన దివ్యాంగుడు సురేష్ కి, రాష్ట్ర ప్రభుత్వం 15 వేలు రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటీ కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు.గురువారం ఆ సంఘం కార్యాలయం నందు బాధితుడు సురేష్ సమస్యను, ఆయన భార్య లక్ష్మి దేవి వారి కుటుంబ సమస్యలను తెలియ జేశారు.ఈ సందర్భంగా గురువారం నాడు స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు మాట్లాడుతూ బాధితుడు సురేష్ 3 సంవత్సరాల నుండి మంచానికే పరిమితు డయ్యాడు.అన్నము తినలేదు, నడువ లేదు.తన పని తను చేసుకోలేని నిస్సహాయ స్థితిలో వున్నాడు.ఆయన భార్య కుమ్మరి లక్ష్మీదేవి 24 గంటలు సపర్యలు చేయాలి.వారిది దివ్యాంగ కుటుంబం 4 గురు జీవితం, ఆర్థిక సమస్యలతో,అర్ధాకలితో జీవనము సాగుతున్నది.కావున రాష్ట్ర ఉన్నతాధికారులు ఆ కుటుంబాన్ని పరిశీలించి,ఆయనకు 6 వేల రూపాయల పెన్షన్ ప్రస్తుతం వస్తున్నది.సురేష్ సదరం సర్టిఫికెట్ నందు 90% గా ఉన్నది. కనుక రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సురేష్ దివ్యాంగ కుటుంబానికి 15 వేలు రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని బాధితుని తరుపున సంఘం కోరుతున్న దని, ఆ కుటుంబానికి రాష్ట్ర యంత్రాంగం మానవతా ధ్రుక్పధంతో ఆలోచించి, తగు న్యాయం చేయుదురని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం సభ్యులు శకుంతల,మద్దమ్మ, సురేష్, రామాంజనేయులు, లక్ష్మి దేవి, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్లపై అవగాహన సదస్సు.

**బేతంచెర్ల జూన్ 18 (నందిపత్రిక)** స్థానిక బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని హెచ్.పి. గోకుల్ గ్యాస్ వినియోగదారులకు, ప్రజలకు వంట గ్యాస్ సిలిండర్ల సురక్షిత వినియోగం మరియు జాగ్రత్తలపై,ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ డి.హరి ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో వంట గ్యాస్ అనేది ప్రతి ఇంట్లోనూ అత్యవసరంగా మారిందని, అయితే దానిని ఉపయోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోకుల్ గ్యాస్ యజమాని బి. సి వెంకట్ రీజనల్ మేనేజర్ పంకజ్ కుమార్,మహమ్మద్ అబ్దుల్ అసిమ్, హెచ్ పి గ్యాస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం..

**తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు చక్రవర్తి లోకేష్ రాజు.**
**ఒంటిమిట్ట మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన- చక్రవర్తి లోకేష్ రాజు.**
**ఒంటిమిట్ట మండలం, నియోజకవర్గ పార్టీ కార్యాలయం, రాజంపేట పట్టణం.**

**వైయస్సార్ కడప జిల్లా జూన్ 18. నందిని ప్రతినిధి.** క్రీడలు శారీరిక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, నియోజకవర్గ చమర్తి లోకేష్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు ఒట్టు మిట్ట మండలం నందు పర్యటిస్తూ స్థానిక జె ఎం ఆర్ మెగా యూత్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండలం అధ్యక్షుల గజ్జల నరసింహారెడ్డి, ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్ల, జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, కలసి చమర్తి లోకేష్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని. చమర్తి లోకేష్ రాజు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ముందుకు సాగాలి అంటే సాధన ముఖ్యమని అన్నారు. అంతకుముందు టోర్నమెంట్ ప్రారంభించిన సరదాగా కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారుల చమర్తి రాజు అందరి ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు మరియు యువత ఆర్గనైజర్/ క్రీడాకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




నంది పత్రిక
శుక్రవారం 19 - 06 -2026

# రౌడీలు ఎలాంటి నేరాలకు పాల్పడినా జిల్లా బహిష్కరణ వేటు వేస్తాం

**పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయాలి శాంతిభద్రతల పరిరక్షణలో డ్రోన్ కెమెరాలను విస్తృతంగా వినియోగించాలి పులివెందుల , మైదుకూరు సబ్ డివిజన్ల నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ దిశా నిర్దేశం**

**వై.ఎస్.ఆర్ కడప జిల్లా.... నంది పత్రిక ప్రతినిధి కడప జూన్ 18:** జిల్లాలో రౌడీయిజం ఎక్కడా ఉండకూడదని, రౌడీయిజం చేయాలని ప్రయత్నించేవారిని జిల్లా బహిష్కరణ చేస్తామని జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారు హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పులివెందుల , మైదుకూరు సబ్ - డివిజన్ల నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విస్తృతంగా డ్రోన్ కెమెరాలను వినియోగించాలని ఆదేశించారు. స్మార్ట్ పోలీసింగ్ ఇండికేటర్స్ అయిన జజు×=, ఈ-సాక్ష్య, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ- సమ్మన్స్, ఈ- ప్రాసిక్యూషన్స్, సి.సి టి.వి 360 తదితర మాడ్యూల్స్ పై పట్టు పెంచుకుని ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలు అందించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి ఇతర శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు.పదే పదే



నేరాలకు పాల్పడే వారిపై ౹ా.ఞ యాక్ట్ తో పాటు జిల్లా బహిష్కరణ కు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లాడ్జిలలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో పులివెందుల డి.ఎస్.పీ శ్రీ బి.మురళి , మైదుకూరు డి.ఎస్.పీ శ్రీ జి.రాజేంద్ర ప్రసాద్ , పులివెందుల , మైదుకూరు సబ్ డివిజన్లలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలన విజయోత్సవ సభా కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 2 ఏళ్ల కూటమి పాలన విజయోత్సవ ర్యాలీ అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఈ విజయోత్సవ ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక కుర్ని ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 2 ఏళ్ల విజయోత్సవ సభ అత్యంత వైభవంగా జరిగింది. ఈ సభలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు మరియు నియోజకవర్గ అభివృద్ధిపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఏమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి , బిజెపి ఇన్చార్జి,జనసేన ఇన్చార్జి, ఎమ్మిగనూరు పరిశీలకులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గోశాల యాగశాల వశిష్ఠ మహర్షి శిల శాసనాలు ఆది ధర్మం గ్రంథం ఆవిష్కరణ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాయచోటి లక్కిరెడ్డి పల్లె మాతంగ మహాపీఠం మొదటి వార్షికోత్సవం సందర్భంగా అంగ రంగ వైభవంగా ఆధ్యాత్మిక శాల గోశాల యాగశాల వశిష్ఠ మహర్షి శిల శాసనాలు ఏర్పాటు చేసిన అనంతరం ఆది జాంబవుడు ఆది ధర్మం గ్రంథ పుస్తక ఆవిష్కరణ జగత్ గురువు శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి, శ్రీ మాతంగ మహాపీఠాధిపతి శ్రీ మాతంగ నందగిరి స్వామి, పూర్ణనాధస్వామి, కె హెచ్ మునియప్ప ఆహార, పౌరాసరఫరాల శాఖమంత్రి వర్యులు మరియు కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గురు స్వాముల సమక్షంలో గ్రంథ పుస్తక ఆవిష్కరణ చేసిన అనంతరం జగత్ గురువు శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ సృష్టికి మూలం మాదిగ మహనీయులని చెప్పుతూ ఆది పురుషుడైన ఆది జాంబవుని వారసులు మాదిగలని భూమి ఆరు నెలలు ముందు పుట్టినవాడు ఆది జాంబవుడు సృష్టిని ప్రకృతి లోని పంచ భూతాలను పుట్టించి జాంబవుని ఆధీనములో సృష్టి నిర్మాణ ప్రయాణం కొనసాగుతున్నదని, నవగ్రహాలు కూడ ఆది జాంబవుని నియంత్రణలో ఉంటాయని అన్నారు. ఆది జాంబవుడు చిరంజీవి, అతడు ఏడేడు పద్నాలుగు లోకాలు ఏలుతున్నాడని సందేశం ఇచ్చారు. మాదిగలు అంటరాని కులం కాదు మహా రాజులు దేవతల అంశ అని, ఆది నుండి మాదిగల పరం పరగా సమాజాన్ని పాలిస్తూ వచ్చిన వారు మాదిగలే అని అన్నారు. ప్రొఫిషర్ ఏకు తిరుపతి రచించిన ఆది జాంబవుడు ఆది ధర్మం అనే గ్రంథాన్ని అధ్యయనం చేస్తే మీ చరిత్ర తెలుస్తున్నదని చెప్పుతూ కర్ణాటక రాష్ట్రంలో కనడ భాషలో ట్రాన్స్ లేషన్ చేసి ఐదువేల మంది సమక్షంలో ఆవిష్కరణ చేస్తానని సభా ముఖంగా ప్రకటించారు. కర్ణాటక రాష్ట్ర ఆహార పౌరసరఫరా శాఖమంత్రి కె హెచ్ మునియప్ప మాట్లాడుతూ కనడలో తర్జుమా చేసి ఈ గ్రంథం పిఠాధి పతుల సమక్షంలో ఆవిష్కరణ చేసి మాదిగ సమాజాన్ని చైతన్యం చేస్తానన్నారు. వివిధ సంస్థల గురువులు మాట్లాడుతూ ఈ



గ్రంథం అన్ని కులాల మతాల ప్రజలు చదవాలని అప్పుడు మాత్రమే జాంబవ వంశీయులు మాదిగ కులం గొప్పతనం తెలుస్తున్నదని వారన్నారు మూడు రాష్ట్రాల ఆధ్యాదిమిక వేత్తలు ప్రజా ప్రతినిధులు ప్రజలు కలిసి గ్రంధ ఆవిష్కరణ శ్రీ మాతంగ మహాపీఠం ధర్మధికారులు వేల్పుల గోపాల్ రమణ శ్రీనివాస్ రమేష్ నరసరావు అరవింద్ బుజ్జిబాబు గురవయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతతకు మారుపేరు అయినా కర్నూలు నగరంలో వైసీపీ అరాచకాలు



**జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు కొరకంచి రవి కుమార్**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** బుధవారం వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్త తైజుం బాషా ను వారి గృహం నందు మరియు వ్యక్తిగత కారణాలతో వైసిపి కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ నభీన్ ను గురువారం జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు కొరకంచ రవి కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మన్సూర్ అలి ఖాన్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి వి.రాజశేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరమార్శించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ నగరము శాంతికి సామరస్యానికి మారుపేరని అలాంటి ప్రశాంతమైన కర్నూల్ నగరంలో గడిచిన కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు తమ రాజకీయ పబ్బం గడుపుకునే నిమిత్తము అరాచకాలు సృష్టిస్తున్నారని కర్నూల్ నగర ప్రజలు వైసీపీ వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సంఘటనలను ప్రస్తావిస్తూ పత్రికల వారితో మాట్లాడుతూ రాజకీయాలలో హత్యలకు తావు లేదని అయితే గొడ్డలి పార్టీ నేతలు అరాచకాలు హత్యలు హత్యాచారాలు కొనసాగించడమే పనిగా పెట్టుకున్నారని ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలకు స్వస్తి పలికి నగరంలో ప్రశాంతతకు దోహదపడాలని వైసీపీ వారికి విజ్ఞప్తి చేశారు హత్య రాజకీయాలు చేయడం వైసిపి వారికి కొత్తేమి కాదని వారి అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే హత్య రాజకీయాలతో మొదలైంది. జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డి



హత్యను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి వారి నాయకత్వం కింద పని చేసే వారికి మంచి అలవాట్లు వస్తాయనుకోవడము పొరపాటేనని అందుకే కర్నూలు నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



## పాఠ్యపుస్తకాలు స్కూల్ కిట్లు పంపిణీ చేయాలి స్మార్ట్ కిచెన్ విధానం రద్దు చేయాలి.

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. నాయక్**



**బేతంచెర్ల జూన్ 18 ( నంది పత్రిక)** ప్రస్తుతం విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ కిట్లు పంపిణీ చేసి,స్మార్ట్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్ నాయక్ డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు, బ్యాగ్స్, షూస్, స్కూల్ కిట్లు ఇంకా పూర్తిస్థాయిలో పంపిణీ కాకపోవడంపై ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అందులో భాగంగా బేతంచర్ల మండలం లోని గొరుమానుకొండ మోడల్ స్కూల్, పట్టణంలోని బీసీ.రెసిడెన్షియల్ హై స్కూల్, మెయిన్ స్కూల్ తదితర పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ నేపథ్యంలో బేతంచెర్ల, పట్టణం మరియు గ్రామాలలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో, విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్న ప్పటికీ అనేక మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, ఇతర స్కూల్ కిట్లు పూర్తిస్థాయిలో అందలేదని గుర్తించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి సకాలంలో అందకపోవడం వల్ల,వారి చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసర మైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు మరియు ఇతర స్కూల్ కిట్లను అత్యవసరంగా సరఫరా చేసి,విద్యార్థులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పాఠశాలల్లో అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానాన్ని రద్దు చేసి, పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మునాఫ్, విజయ్, రవి పాల్గొన్నారు.

# జీవితకాల సారధి గడియారం

**నంది పత్రిక:**మానవ జీవనసాఫల్యతలో సమయపాలన కీలకభూమిక పోషిస్తుంది.ప్రగతి పురోగతి సాధనలోకాలం విలువైందనిగడియారం హెచ్చరిస్తుంది.టిక్ టిక్ మంటూసాగే గడియారపు ముళ్ళు నిరంతరం శ్రమించే విరామమెరుగని ఓకాలయంత్రం మానవప్రగతికినీవేకదాసూత్రధారువుప్రణాళికల అమలుకునీవే కదా దిక్సూచివినిశ్శబ్ద రాత్రుల్లో నీముళ్ళు కదిలినా నిద్రించే లోకానికిఅలారం శబ్దంతోమేలుకొలుపు పాడుతావుజనాన్ని పనులకు పురమాయిస్తావుసుఖమున్నాకష్టమున్నాసమానంగా చూస్తూసమదృష్టితో బతకాలని పాఠాలు నేర్పుతావు.రాజునైన పేదనైనఒకేలాచూస్తావు. ధనమున్నా బలమున్నానీ పరుగును ఆపవు గడచినకాలంతిరిగిరాదనిచెపుతూసమయమేసంపదఅనిహితబోధచేస్తావు.ముందుకుసాగాలనినిత్యం హెచ్చరిస్తావు.ప్రేమాభిషేకం చిత్రంలోనిపాట ఆగదు ఏ నిమిషమునీకోసం ఆగితే సాగదు.ఈలోకంముందుకు సాగదు ఈ లోకంఅన్నది జీవితంలో సమయంవిలువకు గడియారమే స్ఫూర్తిఓటమితో కుంగిపోతేటైమ్ దాటిపోతుంది అంటావుగెలుపుతోవిర్రవిగితే గర్వపడకు అనివారిస్తావుక్షణాల విలువనుగుండెచప్పుడు గామారుసూ ్రబతుకుపుస్తకములో పేజీలు తిరిగేస్తుంటావునీవు తిరిగే గుండ్రని వలయం మనిషికి నేర్పే జీవిత కాల చక్రంసమయమే సంపద అంటావు.సకాలంలోస్పందిస్తేనేసత్ఫలితాలు సిద్ధిస్తాయనిదశ దిశను నిర్దేశిస్తావు.కష్టాల చీకటి తర్వాతసుఖాల వెలుగు వస్తుందనిమార్పు ఒక్కటే జగతిలో శాశ్వతమనిఆశావ హదృక్పథంతోఅడుగులువేస్తేఅభివృద్ధిసాకారమవుతుందని నిరేశిస్తావు.ఆలస్యం అమృతం విషమనిగుర్తుచేస్తూకర్తవ్యాన్ని సకాలంలో నెరవేర్చమంటావు.నీ కదలికలతో మానవ మనుగడ ముడివడి ఉందిప్రతి క్షణాన్ని అద్భుతంగాబ్రతకమనిదీవిస్తావు.హృదయపు లయకునువ్వే కదా తోడు నీతోనడిచినవాడుఎన్నటికీ కాదు బేజారు చేతికి ధరించే కాలరత్నానివి స్త్రీపురుష భేదంలేకుండాఅందరికిముంచేతికికంకణమైతావుఆరోగ్యసూచనలకుమార్గదర్శివైఆరోగ్యానికిడిజిట్సు మాచారదర్శిగా అలరారుతున్నావునిన్నుగెలిచినవాడే లోకానికి విజేత అవుతాడుటైమ్ ఈజ్ వెల్త్ వర్క్ ఈజ్ వర్షిప్ మన జీవన శైలి కావాలి.సమయపాలనతో వికసితభారతలక్ష్య సాధనకు పౌరసమాజంసాగిపోవాలి.ఆగదు కాలం ఆగదుఈజీవన గమనంకాల సారది ,నడిపించే దారిలోసాగిపోవడమే మన కర్తవ్యం కావాలి. (జూన్19జాతీయ వాచ్దినోత్స వంసందర్భంగా) నేదునూరి కనకయ్య కాలమిస్ట్ కరీంనగర్.

## రెండేళ్ల కూటమి పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న జనసేన పార్టీ కో ఆర్డినేటర్ చింత సురేష్ బాబు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాణ్యం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో "సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ సభ" కర్నూల్ నగరంలోని నంద్యాల రోడ్డులో గల ఏ యం ఆర్ కన్వెన్షన్ హాల్ లో గురువారం ప్రభుత్వాధికారులు ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా.. ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ పాణ్యం నియోజక వర్గంలో ఇండస్ట్రియల్ కార్రీడర్ ఏర్పాటు కావటం జిల్లా అదృష్టంగా భావిస్తూ అన్ని పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు గత ప్రభుత్వంలో పంచాయతీ రాజ్ శాఖ దేశంలో 24వ స్థానంలో ఉండేది.. దానిని కేవలము రెండు సంవత్సరాలలోనే ఏపీ పంచాయతీ రాజ్ శాఖను మొదటి స్థానంలో నిలిపిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కుతుంది అని తెలియచేశారు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోడ్పాటు తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి హామీల అమలు విషయంలో ముందుకు దూసుకెళ్తుంది అని వివరించారు.



# నంద్యాల మార్క్‌ఫెడ్ గోదాముల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నేడు నంద్యాలలోని బొమ్మలసత్రం లో ఉన్న మార్క్‌ఫెడ్ కార్యాలయం మరియు గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి ఫరూక్ గోదాముల్లో నిల్వ ఉన్న సరుకు నిల్వలను (స్టాక్) క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడున్న రికార్డులను తనిఖీ చేసి, నిల్వల వివరాలు, పంపిణీ తీరును గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిల్వల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను మంత్రి ఫరూక్ ఆదేశించారు.

ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, గోదాములలో ఉన్న సరుకుల నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, ఉడుమలాపురం కళ్యాణ్, రాయమాల్పురం చంద్రారెడ్డి, పబ్బతి వేణు , మున్నా, నాగేశ్వరరావు, బుగ్గ రాముడు మరియు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలులో ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం

## 207 కేజీల ప్లాస్టిక్ స్వాధీనం, రూ. 45 వేల జరిమానా




**నంది పత్రిక, కర్నూలు నగరపాలక సంస్థ** నగరంలో సింగిల్ యూజ్ (ఏకకాల వినియోగ) ప్లాస్టిక్ నివారణే లక్ష్యంగా కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. 'ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ – 2016' అమలులో భాగంగా నగరంలో గత కొన్ని రోజులుగా ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.

**వ్యాపార సముదాయాలపై దాడులు** నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు.. ఈ నెల 6వ తేదీ నుండి 16వ తేదీ వరకు పారిశుధ్య తనిఖీ అధికారులు, వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు సంయుక్తంగా కర్నూలు పరిధిలోని వివిధ వ్యాపార సముదాయాలు, ప్లాస్టిక్ విక్రయ దుకాణాలు, వీధి వ్యాపారులపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 207 కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం జరుపుతున్న వారిపై రూ. 45,000ల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

**భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవు!**

నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మడం కానీ, కొనడం కానీ చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్ అమ్మే షాపుల యజమానులపై భవిష్యత్తులో మరింత భారీ జరిమానాలు విధించడమే కాకుండా, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రత్యామ్నాయాలపై 'కళాజాత' ద్వారా అవగాహన**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించి, వాటి స్థానంలో పర్యావరణానికి హాని కలిగించని పేపర్ బ్యాగులు, కాటన్ బ్యాగులు, జ్యూట్ (జనపనార) బ్యాగులను ప్రత్యామ్నాయంగా ఉపయోగించాలని నగరపాలక సంస్థ కోరింది. దీనిపై నగర ప్రజలకు, వ్యాపార సముదాయాల యజమానులకు అవగాహన కల్పించేందుకు 'కళాజాత' బృందాల ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ప్లాస్టిక్ రహిత నగరంగా మారుద్దాం: కమిషనర్ పిలుపు**

కర్నూలు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించడానికి నగర ప్రజలు, వ్యాపారులు తమ వంతు సహకారాన్ని అందించాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

అందరూ భాగస్వాములై కర్నూలును ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్‌కు కూడా సమాచారం అందించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## 38 వార్డ్ వై.ఎస్.ఆర్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 38 వార్డ్ వై.ఎస్.ఆర్ నగర్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు . ఈ మేరకు వార్డులో రోడ్లు మరియు డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరై భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. వై.ఎస్.ఆర్ నగర్ అభివృద్ధికి టి.డి.పి. కట్టుబడి ఉందని . ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎటువంటి రాజీ పడబోమని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , తాటికొండ బుగ్గరాముడు, మహేష్ బాబు, హిమామ్ హుస్సేన్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర, మరాఠీ సూరి ,చిన్న రాముడు, సౌభాగ్యవతి, యాలిశా, హాసాన్, ఫిరోజ్,త్రిలింగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తెనాలిలో వైఎస్సార్ విగ్రహ తయారీని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...




**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పర్యటించారు. తెనాలిలోని ప్రముఖ శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, వారి తనయుడు కాటూరి రవిచంద్ర ల ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ తయారీని ఆయన స్వయంగా పరిశీలించారు. విగ్రహ శిల్పకళా నైపుణ్యాన్ని చూసి ఆయన శిల్పులను అభినందించారు. నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ నందు ఇటీవల మహానేత దివంగత డా.వైఎస్సార్ విగ్రహం ధ్వసం జరిగిన ఘటన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తన సొంత నిధులతో డా.వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజల సాక్షిగా ప్రకటించడం జరిగింది. ఈ మేరకు ఆయన తెనాలీలో డా.వైఎస్సార్ విగ్రహ తయారీని పరిశీలించారు. శిల్పకళకు పుట్టినిల్లుగా పేరుగాంచిన తెనాలి పట్టణంలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నంద్యాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న అత్యంత భారీ, ప్రతిష్టాత్మక వైఎస్సార్ విగ్రహాన్ని తెనాలికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, వారి కుమారుడు కాటూరి రవిచంద్ర తయారు చేస్తున్నారు. ఈ విగ్రహ తయారీ పనులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారు శిల్పశాలను సందర్శించి స్వయంగా పరీక్షించారు. విగ్రహం యొక్క రూపకల్పన, వైఎస్సార్ గారి ముఖంలో ఉండే ఆ చిరునవ్వు, ఆయన రాజసం ఉట్టిపడేలా శిల్పాన్ని మలుస్తున్న తీరును చూసి రవిచంద్ర కిషోర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ రూపానికి నిలువెత్తు రూపంగా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

# గౌరు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర



**నంది పత్రిక కర్నూలు క్రైమ్** కర్నూలు డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కె.వి. రాఘవేంద్ర గురువారం మాధవి నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డిని, అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు . ఈ సందర్భంగా గౌరు దంపతులకు డీఎస్పీ రాఘవేంద్ర పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై వారు కాసేపు చర్చించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీకి గౌరు చరిత రెడ్డి, వెంకట రెడ్డి దంపతులు అభినందనలు తెలియజేస్తూ, విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలనలో పాణ్యం ప్రగతిపథం

### ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం

### ఘనంగా 'రెండేళ్ల నమ్మకం' నియోజకవర్గ స్థాయి సమావేశం



**నంది పత్రిక కల్లూరు** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు సమ ప్రాధాన్యత ఇచ్చిందని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కర్నూలు పట్టణంలోని ఏఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆమె అధ్యక్షతన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" అనే అంశంపై పాణ్యం నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన వల్ల పాణ్యం నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్ బాబు, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు మద్దిలేటి రెడ్డి, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి అనుబంధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# జమ్మినగర్ తాండలో ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం




**వెలుగోడు జూన్ 18 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు మండలం జమ్మినగర్ తాండలోని 99వ బూత్‌లో గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ ఫర్జానా, బిఎల్ఎలతో కలిసి ఓటర్ల వివరాలను పరిశీలించి ఎన్యూమరేషన్ ఫారాలు. అర్హులైన ప్రతి ఓటు తమ వివరాలను సరిచూసుకొని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల వైస్ ఎంపీపీ కొడవత్ శంకర్ నాయక్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నగేష్ నాయక్ పాల్గొన్నారు.

## రికార్డు ధర పలికిన హైదరాబాద్ భూములపై న్యాయ వివాదం.. ఎస్బీఐ పిటిషన్‌తో వేలానికి బ్రేక్

హైదరాబాద్ నగరంలోని రాయదుర్గంలో ఇటీవల రికార్డు ధర పలికిన అత్యంత ఖరీదైన భూముల వేలం ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. వేలం వేసిన భూమిలో కొంత భాగం తమదేనంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) దాఖలు చేసిన పిటిషన్‌తో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఉత్తర్వులతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ లావాదేవీపై సందిగ్ధత నెలకొంది. రాయదుర్గం పాన్‌మక్తాలోని నాలెడ్జ్ సిటీ పరిధిలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఈ–వేలం వేయడాన్ని సవాలు చేస్తూ ఎస్బీఐ కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారణ చేపట్టారు.

# జిల్లాలో జూన్ 21న నీట్ (యూజీ)2026 రీ-ఎగ్జామినేషన్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

## జిల్లాలోని 16 నిర్దేశిత కేంద్రాలలో పరీక్షకు హాజరు కానున్న 4,995 విద్యార్థులు

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** ఈ నెల 21 వ తేదీన జరగనున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నీట్ (యూజీ)2026 రీ-ఎగ్జామినేషన్ ను ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2 గం నుండి 5 గం వరకు జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థులకు సాయంత్రం 6.15 గంటల వరకు అదనపు సమయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డులో పేర్కొన్న రిపోర్టింగ్ సమయానికి చాలాముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకుని భద్రతా తనిఖీలు, ధృవీకరణ ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని 16 నిర్దేశిత కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, సుమారు 4,995 విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. రీ-ఎగ్జామినేషన్ ను పారదర్శకంగా నిర్వహించడానికి తహశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ లకు మానిటరింగ్ ఆఫీసర్ లుగా పరీక్ష కేంద్రాల వద్ద పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి సెంటర్ కు ఒక తహసీల్దార్, ప్రతి నాలుగు సెంటర్లకు జిల్లా అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు ఇతర శాఖాధికారులతో సమన్వయం చేసుకుంటూ, పరీక్ష సజావుగా, నియమ నిబంధనలకనుగుణంగా నిర్వహించడానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, జనసందోహ నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా నిర్వహణతో ప్రత్యక్ష సంబంధం లేని అధికారులు, వ్యక్తులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్‌టీఏ అధికారులు, జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యులకు మాత్రమే కేంద్రాల్లో ప్రవేశానికి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ పోలీసు అధికారిని నియమించారని, ప్రతి 100 మంది అభ్యర్థులకు ఒక ఫ్రిస్కింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్రిస్కింగ్ బృందాల్లో మహిళా పోలీసు సిబ్బంది, మహిళా హోమ్ గార్డులు తగిన సంఖ్యలో ఉండేలా చూడాలని తెలిపారు. హ్యాండ్‌హెల్డ్ మెటల్ డిటెక్టర్లతో అభ్యర్థుల తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. నీట్ యూజీ2026 రీ-పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-ఎగ్జామినేషన్‌కు అర్హత పొందిన అభ్యర్థుల కోసం తాజా అడ్మిట్ కార్డులు అధికారిక నీట్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. అభ్యర్థులు తమ తాజా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకుని, అందులో పేర్కొన్న పరీక్షా కేంద్రం, రిపోర్టింగ్ సమయం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. గతంలో జారీ చేసిన అడ్మిట్ కార్డులు ఈ రీ-ఎగ్జామినేషన్‌కు చెల్లవని స్పష్టం చేశారు.పరీక్షను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, పర్యవేక్షణ వ్యవస్థల బలోపేతం, పరీక్షా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, అదనపు తనిఖీ విధానాల విషయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.విద్యుత్ శాఖ అధికారులు రీ-పరీక్షల సందర్భంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచడంతో పాటు, అవసరమైన మందులు,



వైద్య సిబ్బందిని అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడంతో పాటు, పరీక్ష అనంతరం తిరుగు ప్రయాణానికి కూడా తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు శారీరక వైకల్యం ఉన్న అభ్యర్థులకు వీల్‌చైర్లు, ర్యాంపులు తదితర అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తహసీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అవసరమైన చోట భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్-163 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసి ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం జరుగుతోందన్నారు.దివ్యాంగ అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు వీఆర్ఏలను నియమించాలని కలెక్టర్ సూచించారు.పరీక్షా మార్గదర్శకాలు మరియు నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో పరీక్షా కేంద్రంలో ప్రవేశం నిరాకరించబడడం లేదా అభ్యర్థిత్వం రద్దు చేయబడే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రీ-పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యమవుతున్న అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# నంద్యాల ఆటోనగర్ లో నూతన రోడ్డు పనులకు భూమిపూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** నంద్యాల ఆటోనగర్ పరిధిలో నూతన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇవ్వడంతో, ఈరోజు ఆ రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గారు టెంకాయ కొట్టి, రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఆటోనగర్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ నూతన రోడ్డు నిర్మాణంతో ఆటోనగర్‌లోని ప్రజలకు, వాహనదారులకు రాకపోకలు సులభతరం అవుతాయని, దీనివల్ల వ్యాపార కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని అన్నారు . అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, ఆటోనగర్ జాకీర్ , ఉడుమలాపురం కళ్యాణ్, రాయమాల్పురం చంద్రారెడ్డి, పబ్బతి వేణు , మున్నా, నాగేశ్వరరావు, బుగ్గ రాముడు మరియు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ భూముల కౌలువేలం పాటల్లో రూ. 15.77 లక్షల రాబడి.



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వాముల వారి ఆలయ భూములు గురువారం ఆలయం నందు కౌలు వేలం పాటలు నిర్వహించారు. ఆలయ భూములు సుమారుగా 83. ఎకరాలు భూములు వేలం పాటలు నిర్వహించగా రూ. 15 . 77 లక్షల రూపాయలు ఆలయాలకు రాబడి వచ్చి నట్లు ఆలయ అధికారి రామాంజనేయ శర్మ పేర్కొన్నారు. ఆలయాలకు సంబంధించిన 83 ఎకరాల కౌలు వేలం పాటలను పర్యవేక్షకులు వి గోపి మరియు ఆలయాల చైర్మన్లు కల్లూరి శకుంతలమ్మ,బి. మారి నాయుడు ల ఆధ్వ ర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,సిబ్బంది. రైతులు,పాటదారులు , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఎగ్జామ్స్ రిజల్ట్ లో నంద్యాల నారాయణ విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారు.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. నంద్యాల జిల్లాలోని నారాయణ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం అంజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ రమేష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఏజీఎం అంజన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా బోధన సాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి నారాయణ జూనియర్ కళాశాల బాటలు వేస్తోందని, క్రమశిక్షణతో కూడిన బోధన అందిస్తున్నామని తెలిపారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ లో నంద్యాల జిల్లాలోనే ఎంపీసీ విభాగంలో రుక్సానా దూదేకుల 467 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచింది. అంతేకాక ఎంపీసీలో హారిక తాతిరెడ్డి , అమీనా షేక్ ,దాముని తన్మై, పత్తి రంగా కిషోర్ , తేజ శ్రీ కోట 466, గని లక్ష్మి అక్షయ, వినుకురి సమిన్వి 465 మార్కులు తో పాటు 465 మార్కులు పైగా 8 మంది 460 మార్కులు పైగా 22 మంది400 మార్కులు పైగా 129 మంది విద్యార్థులు సాధించారు జూనియర్ ఎంపీసీ పాస్ పర్సంటేజ్ 95.88. బైపీసీ విభాగంలో అలీనా 451 మార్కులతో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించింది. మనుదీప్ కరణం 450, అశ్లేష 449, వెంకట భవిత శ్రీ కుంచపు 448, సుష్మిత పెబ్బేటి 447, సేవిత దాసరి 446, అష్రాఫ్ షేక్ 445 మార్కులు తో పాటు 450మార్కులు పైగా 3 మంది 445 మార్కులు పైగా 11 మంది400 మార్కులు పైగా 37 మంది విద్యార్థులు సాధించారు జూనియర్ బైపీసీ పాస్ పర్సంటేజ్97.14 తో టౌన్ టాప్ గా నిలిచింది . ద్వితీయ



సంవత్సరం ఇంటర్ పరీక్ష ఫలితాల్లో దివ్య శ్రీ 989 మార్కులతో టాపర్ గా నిలిచింది. పిడతల రణధీర్ రెడ్డి987, పూజిషా , శివ ప్రియ, హర్షిత్, ఈశ్వర వరప్రసాద్ 986, మహమ్మద్ ఆఫ్రిది ఖాన్, సాయి హర్షిత 984, కారుణ్య, సాయి జయం ఖలీల్ ఖాజా లకు 982 మార్కులు, సౌమ్య, స్ఫూర్తి పవిత్ర , లక్ష్మీ ప్రసన్న 981, స్పందన, గురు చరణ్980 మార్కులు సాధించారు. 985 మార్కులు పైగా6, 980 మార్కులు పైగా 16 మంది, 950 మార్కులు పైగా 61 మంది, 900 మార్కులు పైగా 125 మంది విద్యార్థులు మార్కులు సాధించారు సీనియర్ ఎంపీసీ పాస్ పర్సంటేజ్ 98.16. సీనియర్ బైపిసి విభాగంలో నసీఫా 991 మార్కులతో టౌన్ టాపర్ గా నిలిచారు. సరయు 989,ఫాతిమా అమ్రిన్ 985, నవనీత్ కళ్యాణ్ 984 ఫైజియా 980 మార్కులు సాధించారు. 990 మార్కులు పైగా 1 రికీ 980కి పైగా 6 మంది, 960కి పైగా 11 మంది, 900లకు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి పాస్ పర్సంటేజ్ 100% సాధించారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిన నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులను ఉమ్మడి కర్నూలు జిల్లా కోర్ డీన్ లింగేశ్వర్ రెడ్డి, డీజీఎం గోవర్ధన్ రెడ్డి, అకడమిక్ డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, వెంకటేశ్వర్లు అభినందించగా ఇందుకు కృషి చేసిన ఏజీఎం, ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పాటును అందిస్తా.. గోళ్ళ రాజేష్



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )**పట్టణంలోని స్థానిక రోజాకుంటలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపంను ఈరోజు కళ్యాణమండపం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక రోజాకుంటలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానము,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అధ్యక్షులు మేడా సుబ్బ గురుమూర్తి, ఉపాధ్యక్షులు గోళ్ళ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం అభివృద్ధిలో భాగంగా కమిటీ పిలుపు మేరకు ఈరోజు గోళ్ళ రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యక్షుల తో పాటు సెక్రటరీలు,కమిటీ సభ్యులందరూ గోళ్ళ రాజే తో కళ్యాణ మండపం అభివృద్ధి,అవసరాల కార్యక్రమాల గురించి ప్రధాన అంశాల గురించి చర్చించారు కమిటీ సభ్యులు. ఈ చర్చలలో భాగంగా కమిటీ సభ్యులు మాట్లాడుతు ఇటీవల కాలంలో కళ్యాణ మండపాలు పేద, మధ్యతరగతి వర్గాలకు శుభకార్యాలు నిర్వహించాలంటే అత్యధిక ధరలకు పలుకుతున్న నేపథ్యంలో పేద మధ్యతరగతి ప్రజలు శు భకార్యాలు నిర్వహించాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని తీసుకోవచ్చారు అదేవిధంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం వారు కేవలం 6000 రూపాయలకే అతి తక్కువ నామమాత్రపు ఖర్చుకే ప్రజలందరికీ శుభకార్యాలను నిర్వహించుకొనేందుకు అనువుగా అందిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కళ్యాణ మండపంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి ఉందన్న విషయాన్ని గోళ్ళ రాజేష్ దిష్టికి తీసుకువచ్చారు కమిటీ సభ్యులు ప్రసన్న వెంకటేశ్వర స్వామి,ఆలయంతో పాటు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందిచేందుకు గోళ్ళ రాజేష్ తనవంతు భాద్యతగా రోజా కుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధిలో తన సయంగా ఎల్లప్పుడు తోడ్పాటును అందిస్తానని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కమిటీ పెద్దలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేడ శుభ గురుమూర్తి, ఉపాధ్యక్షులు గోళ్ళ వెంకటలక్ష్మి, సెక్రటరీలు జీలా శైలజ, ఇటికాల చంద్రమౌళీశ్వర గుప్తా, అమరేందర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 24న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## జొన్నగిరి జియో మైసూర్ గోల్డ్ మైన్స్ సందర్శన బహిరంగసభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24న కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి తొలుత హెలిప్యాడ్‌కు చేరుకుని జొన్నగిరిలోని జియో మైసూర్ గోల్డ్ మైన్స్‌ను సందర్శిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా భూమిపూజ, బంగారం పంపిణీ కార్యక్రమం, ప్లాంట్ పరిశీలన అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్, రహదారులు, బారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లను రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్, పారిశుధ్యం, లైటింగ్, సౌండ్ సిస్టమ్, ఎల్‌ఈడీ స్క్రీన్లు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ క్యాంప్‌లు, తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి పీఎండీఎస్, డ్రిప్ ఇరిగేషన్, జలధార-జలహారతి, స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర, డి ఆర్ డి ఏ, స్కిల్ డెవలప్మెంట్ తదితర కార్యక్రమాల ద్వారా సాధించిన విజయాలను ప్రతిబింబించేలా ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా వీవీఐపీ, వీఐపీ అతిథుల కోసం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. సమావేశానికి వచ్చిన ప్రజలకు భోజనం ఏర్పాట్లలో లోపం లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రిపేరు పేరుతో చెరువు లో నీళ్లన్నీ ఖాళీ





## వారం రోజులైనా మరమ్మతులు లేవు
## అక్రమంగా చేపలు పడుతున్నారని ఫిర్యాదు

**బండిఆత్మకూరు నంది పత్రిక జూన్ 18:** రాజకీయమనే అధికార మత్తులో పడిపోయిన కొందరు మైనర్ ఇరిగేషన్ అధికారులు మాయా జాలాన్ని సృష్టిస్తున్నారు. రిపేర్ల పేరుతో చెరువు లో నీళ్లన్ని బయటకు వదలి వేయటం వల్ల రైతు ప్రయోజనాలను ఆర్థికంగా దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి సమీపంలో ఉన్న బండి ఆత్మకూరు చెరువు షట్టర్లకు మరమ్మతులు చేయాలని ఈనెల 12వ తేదీన చెరువులోని నీళ్లను బయటకు వదిలివేశారు. చెరువులో నీళ్లను బయటికి వదిలి వారం రోజులవుతున్నప్పటికీ సెట్టర్ల మరమ్మత్తులకు మాత్రం మైనర్ ఇరిగేషన్ అధికారులు పూనుకోకపోవడం విడ్డూరంగాను వింత గాను ఉంది. ఈ చెరువు కింద రెండు వందల ఎకరాల ఆయకట్టు భూములు సాగవుతూ ఉండగా, మరో 200 ఎకరాల నాన్ ఆయకట్టు భూములు సాగు అవుతూ ఉన్నాయి. చెరువులో నీళ్లన్ని ఖాళీ అవడంతో భవిష్యత్తులో తమ భూములకు నీటి అవసరాలు ఎక్కడినుంచి వస్తాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఏ అధికారంతో మైనర్ ఇరిగేషన్ అధికారులు చెరువులో నీళ్లన్నీ బయటకు వదిలివేశారని కూడా రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు జలహారతి కార్యక్రమం పేరుతో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు కృషి చేస్తూ ఉంది. ప్రతి నీటి బిందువు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే హెచ్చరిస్తూ ఉండగా, మైనర్ ఇరిగేషన్ అధికారులు మాత్రం ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. చెరువులో నీళ్లన్నీ ఎందుకు వదిలివేశారు అని అధికారులను ప్రశ్నిస్తే మరమ్మతులని సాకులు చెబుతున్నారు. ఎంతసేపు! ఒక వాన పడితే చెరువు నిండిపోదా! అంటూ కూడా వితండవాదం చేస్తున్నారు. చెరువులో నీళ్లు అంటిని బయటికి వదిలేందుకు వేరే కారణాలు ఉన్నాయన్న సత్యం అధికారులకు తెలిసినప్పటికీ, దానికి మాత్రం సరైన రీతిలో సమాధానం ఇవ్వడం లేదు.

**వివాదంగా మారిన చేపల పంచాయతీ**

చెరువులో నీళ్లన్నీ ఖాళీ కావడంతో తమ పరిస్థితి ఏమిటని అన్నదాతలు ఒకవైపు ఆందోళన చెందుతూ ఉండగా, మరోవైపు చెరువులో చేపల వ్యవహారం వివాదానికి తెరలేపింది. బండి ఆత్మకూరు చెరువు గత 30 సంవత్సరాల నుండి గడివేముల మండలం కరిమద్దెల గ్రామ సొసైటీ పరిధిలో ఉంది. ఈ చెరువులో చేపలు పట్టుకునేందుకుగాను వెలుగోడు కు చెందిన సింగ సాని వెంకట రమణ అనే లీజు దారుడు కరిమద్దల గ్రామ సొసైటీకి రెండు విడతలుగా 4.5 లక్షల రూపాయలను చెల్లించానని చెబుతున్నారు. చెరువులో నీళ్లు ఖాళీ అవడంతో చేపలు పట్టుకునేందుకు బండి ఆత్మకూరుకు చెందిన స్థానిక నాయకులు కొందరు చేపలు పట్టుకునేందుకు గురువారం ప్రయత్నాలు చేశారు. ఈ విషయం చెరువు లీజు దారుడు సింగసాని వెంకట రమణకు తెలియడంతో చెరువు దగ్గరకు చేరుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఇరువురు పోలీసులు వెంటనే చెరువు దగ్గరకు చేరుకొని చేపలు పట్టే ప్రయత్నాన్ని విరమింప చేశారు. ఈ విషయంలో ఓ నాయకుడు జోక్యం చేసుకొని ఎమ్మెల్యే చెప్పారు అంటూ అక్కడివారికి చెప్పారని సమాచారం. ఈ విషయాన్ని తాను ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తానని లీజుదారుడు సింగసాని వెంకట రమణ అక్కడి నుండి ఆత్మకూరుకు బయలుదేరి వెళ్లారు. చెరువులో అక్రమంగా చేపలు పడుతున్నారన్న విషయాన్ని నందికొట్కూరుకు ఫిషరీ డెవలప్మెంట్ అధికారి భరత్ కూడా లీజుదారుడు సమాచారం అందించారు. ఎఫ్డిఓ భరత్ వెంటనే ఇక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ విషయంలో ఆయన ఏమి చేయకుండా వెనుతిరిగి పోయారు.

# అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

### ఫ్రీ స్కూలు బలోపేతం చేయాలి
### అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి



**నంది పత్రిక ఆత్మకూరు...** ఆత్మకూరు : 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి, ఫ్రీ స్కూలు బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవిలు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి ఫ్రీ స్కూలు బలోపేతం చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు చిన్నపిల్లలకు గర్భవతులకు అనేక సేవలు అందిస్తున్నారని, యాఫ్ ల పని ఒత్తిడి విపరీతంగా పెరిగిందని, పనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటరులు గా అప్ గ్రేడ్ చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పని భారం పెంచే నవచేతన యాప్ ను రద్దు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీలమ్మ, విజయలక్ష్మి, రమణమ్మ, స్వప్న, లక్ష్మీదేవి, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామచంద్ర యాదవ్ పుట్టినరోజు వేడుకలు



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 (నంది పత్రిక ):** బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ గారి పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు, పార్టీ నేత డాక్టర్ బండారు నాగేశ్వరావు యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి పేద వర్గాలకు తమను తాము పరిపాలించుకునే అవకాశాలను కల్పించారని ప్రశంసించారు. రామచంద్ర యాదవ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతుడిని కోరుకుంటూ ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీవై పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి ఎస్. రఘురాముడు యాదవ్, బోడె రామచంద్ర యాదవ్ అభిమానులు, పార్టీ మద్దతుదారులు రామయ్య, శివ, సురేష్, ఉత్తం, చిన్నారి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలన ప్రజా విశ్వాసానికి నిదర్శనం

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి
### ఆత్మకూరులో ఘనంగా రెండేళ్ల పాలన సభ.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
### రూ.700 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాం: ఎమ్మెల్యే

**ఆత్మకూరు, జూన్ 18 (నంది పత్రిక):** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసి సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నదని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో గురువారం నిర్వహించిన "రెండేళ్ల సంక్షేమం, అభివృద్ధి" పాలన వేలాది మంది ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందన్నారు. కేంద్ర ప్రధాని మోదీ సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ల సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో గత రెండేళ్లలో సుమారు రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. సున్నిపెంటలో రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, డ్రేజీలు, వీధి దీపాల ఏర్పాటు, ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.140 కోట్లతో ఇంటింటికీ సదుపాయం, రూ.22 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేశామన్నారు. సాగునీటి ప్రాజెక్టులైన శ్రీశైలం జలాశయం, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం, తెలుగుగంగ, కేసీఆ ల్ పనులకు ప్రాధాన్యత ఇచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు.



మహానంది నుంచి బోయలకుంట్ల మెట్ట వరకు రహదారి నిర్మాణం, వివిధ మండలాల్లో రోడ్ల అభివృద్ధి పనులతో ప్రజా రవాణా సౌకర్యాలు మెరుగుపరిచామన్నారు.

**శిల్పా చక్రపాణి రెడ్డికి ఎమ్మెల్యే సవాల్ :** వైసీపీ ప్రజల తిరస్కరణ నుంచి గుణపాఠం నేర్చుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నేతలు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సిద్ధమైతే తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీపీ తిరుపలమ్మతో పాటు వెంకటాపురం, కరివేణ గ్రామాలకు చెందిన మరో మైనార్టీ, దళిత కుటుంబాలు వైఎస్సార్సీపీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.

51 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీఅనంతరం సీఎం రిలీఫ్ ఫం డ్ కింద మంజూరైన రూ.30 లక్షల విలువైన చెక్కులను 51 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు. పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో

# గాజులపల్లెలో ఫార్మ్ పాండ్‌ను పరిశీలించిన కలెక్టర్





**మహానంది, జూన్ 18 (నంది పత్రిక):-** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫార్మ్ పాండ్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా గురువారం పరిశీలించారు. గ్రామంలో అమలవుతున్న సహజ సిద్ధ వ్యవసాయ విధానాలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి సాగు పద్ధతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు హుస్సేన్ రెడ్డి తన పొలంలో వీడ్ మ్యాట్స్ వినియోగంతో రోజ్ (గులాబీ) సాగు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మేరిగోల్డ్ (బంతిపూలు) సాగు చేస్తున్న విధానాన్ని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయిల్ పామ్ తోటల్లో సాగు చేస్తున్న అంతర పంటలు, పీఎండీఎస్ (ఫ్రీ మూన్ సన్ డ్రై సోయింగ్) విధానంలో చేపడుతున్న వ్యవసాయ పద్ధతులపై అధికారులు, రైతుల నుంచి సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

### ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు కావాలి
### బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జూన్ 18(నంది పత్రిక):-** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం సిరివెళ్ల మండలంలోని గోవిందపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్వర్ణగ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ పరిధిలో పనిచేస్తున్న బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరు, వారి సంఖ్య, రోజువారీగా స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటి పరిష్కార స్థితి, ఇప్పటివరకు నమోదైన చేర్పులు, తొలగింపులు, మార్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో సమావేశమై ప్రత్యేక సవరణ కార్యక్రమంపై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ప్రతి అర్హుడైన ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా



నిర్వహించేందుకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధృవీకరణ అనంతరం ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేసి పూర్తి చేయాలని సూచించారు. వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని, ప్రతి అర్హ ఓటరుకు సంబంధించిన సమాచారం ఖచ్చితంగా నమోదు కావాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరచడం, పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి యాప్‌లో నవీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# ఐటీఆర్ ఫైలింగ్ లో చేయకూడని 6 తప్పులు ఇవే!

ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు ప్రక్రియ ప్రస్తుతం ఊపందుకుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి (అసెస్‌మెంట్ ఇయర్ 2026–27) సంబంధించి రిటర్న్ దాఖలు చేయడానికి గడువు సమీపిస్తుండటంతో, పన్ను చెల్లింపుదారులు చేసే కొన్ని సాధారణ పొరపాట్లపై నిపుణులు అప్రమత్తం చేస్తున్నారు. ఇటువంటి తప్పుల వల్ల రిఫండ్ పొందడంలో జాప్యం జరగడమే కాకుండా, ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఆడిట్ అవసరం లేని సాధారణ వేతన జీవులు, వ్యక్తులు (ఐటీఆర్–1, ఐటీఆర్–2) 2026 జూలై 31 లోపు తమ రిటర్న్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. వ్యాపార ఆదాయం ఉండి, ఆడిట్ పరిధిలోకి రాని వారు (ఐటీఆర్–3, ఐటీఆర్–4) 2026 ఆగస్టు 31 గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి.

# రెండేళ్ల పాలన ప్రజా విశ్వాసానికి నిదర్శనం



**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

**ఆత్మకూరులో ఘనంగా రెండేళ్ల పాలన సభ.. వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం**

**సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలుగా నియోజకవర్గ ప్రగతి,**

**రెండేళ్లలో రూ. 700 కోట్లతో అభివృద్ధి పనులు,**

**అభివృద్ధిపై చర్చకు శిల్పా చక్రపాణి రెడ్డికి ఎమ్మెల్యే సవాల్,**

**శిల్పా వ్యవహార శైలిపై విసుగు చెంది టీడీపీలో చేరిన ఆత్మకూరు ఎంపీపీ, పలువురు మైనార్టీ నేతలు**

**ఆత్మకూరు, జూన్ 18:** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుని, సంక్షేమం మరియు అభివృద్ధిలో ప్రజాదరణతో దూసుకుపోతోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్ నందు గురువారం నిర్వహించిన 'రెండేళ్ల పాలన - సంక్షేమం, అభివృద్ధి' సభ వేలాదిగా తరలివచ్చిన ప్రజల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించిందని కొనియాడారు. కేంద్రంలో మోదీ సహకారం, రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు పడ్డాయని, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందని వివరించారు. నియోజకవర్గ పరిధిలో గత రెండేళ్లలో రూ. 700 కోట్ల నిధులతో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సున్నిపెంటలో రూ. 11 కోట్లతో రోడ్ల విస్తరణ, నూతన సీసీ రోడ్ల నిర్మాణం, ప్రధాన రహదారులపై డివైడర్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాల ఏర్పాటు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ. 140 కోట్లతో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం, మరో రూ. 22 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ. శ్రీశైలం జలాశయం, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం, తెలుగుగంగ, కేసీ కెనాల్ వంటి సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెట్టి రైతాంగాన్ని ఆదుకున్నామన్నారు. మహానంది - బోయలకుంట్ల మెట్ట వరకు సుమారు రూ.8కోట్లతో నూతన రహదారి నిర్మాణంతో పాటు బండి ఆత్మకూరు, మహానంది మండలాల్లో నూతన రహదారుల నిర్మాణంతో ప్రజా రవాణాను మెరుగుపరిచామన్నారు, బండి ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీశైలం, మహానంది దేవస్థానాల ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ప్రభుత్వ కళాశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో మౌలిక వసతుల విస్తరణ. ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్‌లలో మినరల్ వాటర్ ప్లాంట్లు, మెరుగైన వసతుల కల్పన చేస్తున్నామన్నారు.

**శిల్పాకు షాక్.. టీడీపీలో చేరిన ఆత్మకూరు ఎంపీపీ మరియు మైనార్టీ నేతలు** తమను ప్రజలు ఛీదరించుకున్నా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీ నేతలు ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారాలు, అహంకార ధోరణిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి దమ్ముంటే నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజల ముందే నేరుగా చర్చకు రావాలని సవాల్ విసిరారు. శిల్పా చక్రపాణి రెడ్డి అహంకార, దిగజారుడు తీరుపై విసుగు చెంది ఆత్మకూరు ఎంపీపీ తిరుపలమ్మ పాటు వెంకటాపురం, కరివేన గ్రామాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు మైనార్టీ, దళిత కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాల పట్ల ఆకర్షితులై.. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అహంకార ధోరణి పట్ల విసుగుచెంది టీడీపీలో చేరుతున్నట్లు ఎంపీపీ తిరుపలమ్మ పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన మైనార్టీ నేత నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని భావించి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.**

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అన్నారు. గురువారం ఆత్మకూరులో జరిగిన రెండేళ్ల పాలన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 30 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందుతుందని అన్నారు.



## ఆత్మకూరు పట్టణంలో నేడు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

### 'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ స్వీకరణ



**నంద్యాల బ్యూరో, జూన్ 18(నంది పత్రిక):-** జిల్లా పరిపాలన చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నేడు ఆత్మకూరు పట్టణంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ఎం.ఎం. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆత్మకూరు మండల ప్రజలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మర్రిపాడులో యూ.టి.ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**మర్రిపాడు జూన్ 18నంది పత్రిక :** మర్రిపాడు యూ.టి.ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు పి. విజయభాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కే.సుధాకర్ మరియు జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ యు.తిరుపాలు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ,సమస్యల పరిష్కారం,విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న యూ.టి.ఎఫ్ సంఘం పట్ల ఉపాధ్యాయుల్లో విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే యూ.టి.ఎఫ్ సంఘంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సభ్యత్వాన్ని స్వీకరించి సంఘం పట్ల తమ విశ్వాసాన్ని చాటారని తెలిపారు.సంఘం మరింత బలోపేతం కావడానికి ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వం తీసుకుని సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హెచ్. మోహన్ ప్రసాద్, టి.సి.వెంగయ్య,ఐ.భాస్కర్,ఎన్.సుబ్బరాయుడు,ఎన్.వెంకటేశ్వర్లు,కే. బాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కడప ను ఇంధన, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం..!



**రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు..**

**వేలాది ఉద్యోగాలకు మార్గం**

**యువత, మహిళలు, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..**

**జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత**

**వై ఎస్ ఆర్ కడప బ్యూరో చీఫ్,జూన్ 18: నంది పత్రిక** రాష్ట్ర అభివృద్ధి,పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. కడప జిల్లా లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని ముఖ్యంగా కడప జిల్లాను పునరుత్పాదక ఇంధన, పారిశ్రామిక రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో ఘనంగా ప్రారంభం అయిన "రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" విజయోత్సవ సభ.. ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్. సవిత తోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ సెల్కే నచికేత్ విశ్వనాథ్ లు హాజరయ్యారు. వారితో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు సి. ఆదినారాయణ రెడ్డి, ఆర్.మాధవి రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీన, కడప నగర కమీషనర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా సౌర, వాయు విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కడప జిల్లాలో భారీ స్థాయిలో సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు అమలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 4,500 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా, ఇప్పటికే 1,100 మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు గ్రిడ్‌కు అనుసంధానమయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రూ.1.07 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు జిల్లాకు రానుండటంతో పాటు వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని చెప్పారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణలు అందించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని వివరించారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే అవకాశాలు సృష్టిస్తున్నామని పేర్కొన్నారు.విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు, తరగతి గదుల ఆధునీకరణ వంటి పనులు చేపట్టామని తెలిపారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర,దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని,మహిళా సాధికారత,యువత అభ్యున్నతి, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రోడ్లు, రైల్వే కనెక్టివిటీ విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి వెల్లడించారు. సుమారు 500 కిలోమీటర్లకు పైగా రహదారి అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, వాటి కోసం రూ.18 వేల కోట్లకు పైగా వ్యయం ప్రతిపాదించబడిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కడప నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. పండుగలు, సంప్రదాయాలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని మంత్రి సవిత అన్నారు.మన పెద్దలు అందించిన విలువలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలు ప్రజల్లో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, యువత సంస్కృతి పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ కడప జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పెట్టుబడుల గమ్యస్థానంగా, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, చివరికి నిజాయితీ, పారదర్శకత, అభివృద్ధే విజయం సాధిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్లకు చెందిన జిల్లా నాయకులు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పలువురు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులుహాజరయ్యారు.



## కడప జిల్లా లో రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు.. వేలాది ఉద్యోగాలకు మార్గం

### పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రంలోనే ముందంజలో కడప జిల్లా..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** పునరుత్పాదక ఇంధన రంగం లో కడప జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతూ రాష్ట్రం లోనే కీలక కేంద్రంగా మారుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో "రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం" విజయోత్సవ సభ.. ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రస్తుతం సుమారు 4.5 మెగావాట్లు (4,500 మెగావాట్లు) సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.జిల్లాలో ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టులు మరియు సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ.1.07 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించబడనున్నాయని చెప్పారు.ఇప్పటికే సుమారు 1,100 మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు గ్రిడ్‌కు అనుసంధానమయ్యాయని, మరిన్ని ప్రాజెక్టులు త్వరలో ఉత్పత్తి ప్రారంభించనున్నాయని వివరించారు. పునరుత్పాదక ఇంధన రంగం అభివృద్ధితో పాటు జిల్లాలో పారిశ్రామికీకరణకు కూడా ఊతం లభిస్తోందన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి స్థానిక యువతను ఉపాధికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రోడ్లు, రైల్వే కనెక్టివిటీ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 500 కిలోమీటర్లకు పైగా రహదారి అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, వీటి కోసం రూ.18 వేల కోట్లకు పైగా వ్యయం ప్రతిపాదించబడిందని వెల్లడించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే కడప నుంచి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. మెరుగైన రవాణా సదుపాయాలతో పెట్టుబడులు, పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని కలెక్టర్ తెలిపారు విద్య, ఉపాధి,మౌలిక వసతులు, ఇంధన రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా కడప జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జిల్లాలో నేరాల నియంత్రణలో గణనీయ పురోగతి..!.





## శాంతిభద్రతల పరిరక్షణలో నాయకుల, ప్రజల సహకారం అభినందనీయం.

## జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

**వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక:** గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో వైఎస్ఆర్ కడప జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలోనూ గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్ లో ఘనంగా ప్రారంభం అయిన "రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" విజయోత్సవ సభలో జిల్లా ఎస్పీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టడంతో పలు రకాల నేరాల శాతం తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు,పోలీసు యంత్రాంగం మధ్య సత్సంబంధాలు నెలకొనడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతోందన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా ప్రజల సంక్షేమం, భద్రతే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయనన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, మహిళా హెల్ప్‌డెస్క్‌లు, షీ టీమ్స్, సైబర్ అవగాహన కార్యక్రమాల ద్వారా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేశామని ఎస్పీ తెలిపారు. బాలల రక్షణ, మహిళలపై నేరాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. అక్రమ మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ వివరించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లాలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్న ఎస్పీ, భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో మరింత మెరుగైన పోలీసింగ్ అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి.

## సర్ పరిశీలించిన నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్–2026 కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి అయ్యేలా చర్యలు చేపట్టాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. నియోజకవర్గంలోని ఇందిరానగర్, బాలాజీ కాలనీ లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్–2026 కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా జూన్ 15 నుంచి సర్ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ఓటర్లు ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు నేరుగా గానీ, బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ద్వారా గానీ అందజేయవచ్చని, ఇంటర్నెట్‌పై అవగాహన ఉన్నవారు స్వయంగా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని తెలిపారు. ఈ మూడు విధానాల్లో ఏదో ఒక రూపంలో సమర్పించిన వారి పేర్లు నమూనా ఓటర్ల జాబితాలో చేర్చబడతాయన్నారు. ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా పేర్లు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు నమోదులు కలిగిన వారు వంటి అనర్హుల పేర్లను తొలగించి ఓటర్ల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను గుర్తించి నమోదు చేయడంతో పాటు, వివాహం లేదా ఇతర కారణాల వల్ల నివాసం మారిన వారికి ఓటును కొత్త ప్రాంతానికి బదిలీ చేసే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. సర్ కార్యక్రమం అంతా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యంతో ఇంటింటి సర్వే జరుగుతోందని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి సందేహాలున్నా సంబంధిత బీఎల్ఓ, ఏఈఆర్ఓ, ఈఆర్ఓ లను సంప్రదించాలని తెలిపారు. నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ మరియు ఎన్నికల హెల్ప్‌లైన్ సేవలను కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, బీఎల్ఓలు, బీఎల్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి..

## హోంగార్డులకు ప్రమాదబీమా సౌకర్యంపై యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులతో అవగాహన...

## ప్రజలకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందండి.....



**నంద్యాల క్రైం, జూన్ 18(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని మైదానంలో హోంగార్డ్స్ పెరేడ్ మరియు దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 60 మంది హోంగార్డులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ హోంగార్డ్ కవాతును పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ హోంగార్డ్ సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి సంవత్సరం హోంగార్డులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని దాని వలన కలిగే ఉపయోగాలను గురించి తెలియజేశారు. మరియు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు , వాటి ప్రయోజనాలు , ఆరోగ్య భద్రత కోసం బీమా ప్రాముఖ్యతపై యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులతో హోంగార్డులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు నంద్యాల జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని వచ్చే విధంగా అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాండెంట్ తో పాటు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పి బి. చిన్ని కృష్ణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, హోంగార్డ్ డి.ఎస్.పి ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, విజయ్ లు, ఆర్ ఎస్ ఐ లు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర ముస్లిం రచయితల సంఘం ప్రధానకార్యదర్శి గా ఎన్నికైన నంద్యాల అబ్దుల్ సమద్



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 18 ( నంది పత్రిక )** రాష్ట్ర ముస్లిం రచయితల సంఘం (రిజిస్టర్ నెం 238/2023)కార్యవర్గ సమావేశంలో నంద్యాల రచయిత షేక్ అబ్దుల్ సమద్ ను ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లిం రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు ప్రముఖ కవి కరీముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శిగా నంద్యాలకు చెందిన అబ్దుల్ సమద్, ఉపాధ్యక్షులుగా మండపేటకు చెందిన ముహమ్మద్ షరీఫ్, సహాయం కార్యదర్శిగా ఈవేమనా రఫీ, కోశాధికారిగా బషీర్ అహమ్మద్, మహిళా కార్యదర్శులుగా బషీరున్నిసా బేగం, ఖుర్షీద్ బేగం, నసీమా బేగం, కార్యదర్శులుగా యస్. యం. సుభాని, ఉమర్ ఫారూఖ్ ఖాన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని కార్యదర్శి అబ్దుల్ సమద్ మాట్లాడుతూ ముస్లిం విద్యాభివృద్ధికి, సామిజక చైతన్యానికి, మతసామరస్యానికి, లౌకిక విలువల పరిరక్షణకు, తెలుగు భాషాభివృద్ధికి, రాజ్యాంగ విలువలు కట్టుబడి "మురసం" పని చేస్తుందని కార్యవర్గం ప్రతిన చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో జిల్లా శాఖలు ఉన్నాయని, లేని చోట జిల్లా కన్వీనర్లు, కార్యవర్గ ఎన్నిక నిర్వహించనున్నట్లు సమద్ ప్రకటించారు. వివిధ సందర్భాలను బట్టి కవిసమ్మేళనాలు,కవిత్వం,కథ, వ్యాసాలు పై శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అన్ని ప్రగతిశీల, లౌకిక, దళిత, బహుజన సాహితి శిబిరాలకు తమ సంఘీభావం ఉంటుందని , మురసం అన్ని రకాల మతోన్మాదాలను, మత ఉగ్రవాదాలను వ్యతిరేకిస్తుందని, దేశ సమైక్యతకు కృషి చేస్తుదని మురసం భవిష్యత్తు కార్యక్రమాలు ప్రకటించారు. త్వరలో జాతీయ అధ్యక్షులు కరీముల్లా, అధ్యక్షులు అబ్దుల్ హాకీం , ప్రధాన కార్యదర్శులు అన్ని జిల్లాలు ప్రర్యటించనున్నట్లు సమద్ తెలిపారు.

# చేపల మార్కెట్ లో కుళ్ళిన చేపలు, రొయ్యలు..



## రెండు దుకాణాలు సీజ్.

## హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్.

**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** నగరంలోని చేపల మార్కెట్లో కుళ్ళి దుర్వాసనతో కూడిన చేపలు, రొయ్యలు ఉన్న రెండు దుకాణాలను సీజ్ చేశామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలతో, కమిషనర్ ఆదేశాల మేరకు లీలా మహల్ వద్ద గల చేపల మార్కెట్ లో వెటర్నరీ ఆఫీసర్, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. తిరుపతి నగరంలోని లీలామహల్ వద్ద గల చేపల మార్కెట్ లో 22 షాపులు ఉన్నాయి. ఇక్కడ కుళ్ళిన చేపలు విక్రాయిస్తున్నట్లు పిర్యాదులు వచ్చాయని తెలిపారు. చేపలు, రొయ్యలను ఫ్రీజర్లలో ఉంచి విక్రాయిస్తున్నారని తెలపడంతో తనిఖీ లు నిర్వహించామని తెలిపారు. ఇందులో షాప్ నంబర్ 9, షాప్ నెంబర్ 10 షాపులలో చెడిపోయినటువంటి నిల్వ ఉంచిన చేపలను, రొయ్యలను గుర్తించామని తెలిపారు. ఫ్రీజర్ కి మూతలు లేకుండా సరియైన పద్ధతిలో నిలువ చేయకపోవడం వలన అందులోని చేపలన్ని పురుగులు పట్టి దుర్వాసన్ వస్తోందని తెలిపారు. ఆ రెండు షాపులలో నిల్వ ఉన్నటువంటి చేపలను తీయించి వాటిపై క్రిమిసంహారకాలను చల్లించి, మున్సిపల్ వాహనంలో డంపింగ్ యార్డుకు తరలించామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 492 నుంచి 498 వరకు 521 సెక్షన్ 541 నుంచి 546 వరకు మరియు 622సెక్షన్ లను అనుసరించి తనిఖీలు నిర్వహించి అందులో ప్రజారోగ్యమునకు హాని కలిగించే విధంగా ఉన్నటువంటి చేపలను స్వాధీనం చేసుకొని సదరు 9,10 షాపులకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి సీజ్ చేశామని తెలిపారు. మిగిలిన 20 షాపులకు పరిస్థితులను వివరించి ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇప్పుడు వాళ్లు ఉంచుకున్న పరిస్థితులను పరిసరాలను మరింత మెరుగ్గా ఉంచి ప్రజల వినియోగమునకు నాణ్యమైన చేపలను ఎప్పటికప్పుడు తెచ్చుకొని విక్రయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నాణ్యమైన చేపలు, తదితరాలను తీసుకువచ్చి ప్రజల వినియోగం వ్యాపారం చేసుకోవాలని, అలా లేనిచో ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి పై తెలిపిన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికీలకు సంఘ నాయకులు, దుకాణదారులు సహకరించారని తెలిపారు. ఈ తనిఖీల్లో వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ గుణశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర: ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై హెల్త్ వర్కర్లకు ప్రత్యేక శిక్షణ

**బేతంచెర్ల జూన్ 18 ( నందిపత్రిక )** బేతంచర్ల నగర పంచాయతీ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ డి.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా "స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర" సంకల్పంలో భాగంగా సచివాలయంల ఎఎన్ఎం లు ఆశా వర్కర్లు సామర్థ్య పెంపుదల (కెపాసిటీ బిల్డింగ్ ) తడి చెత్త పొడి చెత్త పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ పొందిన హెల్త్ వర్కర్లు మరియు ఆశా కార్యకర్తలు ఇకపై ప్రతి ఇంటికీ స్వచ్ఛత సందేశాన్ని తీసుకెళ్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించా లన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హరి ప్రసాద్ యు పి హెచ్ సి డాక్టర్ తస్లీమా స్వచ్ఛంద కార్పొరేషన్ షబానా జగదీష్ మరియు నగర పంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ మధు, సచివాలయం ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు పారిశుద్య కార్మికులుతదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల మానసిక వికాసం కోసమే అంగన్వాడి కేంద్రాలలో యోగ : అంగన్వాడి వర్కర్స్



**నందికొట్కూరు జూన్ 18( నంది పత్రిక)** చిన్నారుల కు విద్య బోధన, ఆటపాటలతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంతో పాటుగా సమగ్ర శారీరక మానసిక వికాసం కోసమే ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో యోగాసనాలు చిన్నారుల, మహిళల చే చేయించడం జరుగుతుందని అంగన్వాడి టీచర్స్ కే ఉమాదేవి, నీ మహబూబ్ బి, భాస్కరమణి తెలియజేశారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు గురువారం పగిడాల మండల పరిధిలోని ఎం గణపురం సచివాలయం 3 దగ్గర ఎం గణపురం, ఎన్ గణపురం, పాతకోట అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో చిన్నారులకు మరియు మహిళలకు యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల చిన్నారుల తో పాటు మహిళలు కు సుల్భమైన యోగాసనాలు అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, మహబూబ్ బి, భాస్కరమణి లు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడి బయట ఏ చిన్నారి ఉండకూడదన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చిన్నారులను సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని వారికి నాణ్యమైన పౌష్టికాహారం ఆహారంతో పాటు విద్య బుద్ధులు నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు గమనించాలని వారు కోరారు. ఈ అంగన్వాడి ఆయాలు మరియు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



## 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**- మండల విద్యాధికారి నాగరాజు**



**కొత్తపల్లి - నంది పత్రిక :** 2026-27 విద్యా సంవత్సరంలో పదవ తరతిగి నందు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి నాగరాజు సూచించారు. మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉన్నతీకరణ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు స్టడిమెటిరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు 8 వ తరగతి వరకు ఉండేదన్నారు. ఈ విద్యాసంవత్సరానికి 10 తరగతి క్లాసులు నిర్వహించేలా ఉన్నతీకరణ జరిగిందన్నారు. అందువల్ల పదవ తరగతికి చెందిన స్టడీ మెటిరియల్ పంపిణీ చేశామన్నారు. దీంతో పాటు కంప్యూటర్ కూడా అందించామన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు పదవతరగతి పునాదివంటిది అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల సహకారం, షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సహకారం ఎంతో అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నిర్వహాకులు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు ఉశేనయ్య, ఉపాధ్యాయులు నూరుల్లా, నిజామొద్దీన్, అల్తాఫ్ హుసేన్, స్వాములమ్మ, బాలాజీరావు, రుక్మిణి, సుభాషిణి, రాజేశ్వరిబాయి, సంధ్యా, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ గవర్నర్ పెండేకంటి వెంకట సుబ్బయ్య జయంతి వేడుకలు



**బనగానపల్లె జూన్ 18నందిపత్రిక** మాజీ గవర్నర్, మాజీ కేంద్ర సహాయ మంత్రి పెండేకంటి వెంకట సుబ్బయ్య 105 వ జయంతి వేడుకలను స్థానిక వాసవి పాల్ టెక్నిక్ కళాశాలలో అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి,విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు కీర్తిశేషులు పెండేకంటి వెంకటసుబ్బయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసులు,రమణా రెడ్డి లు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లోని సంజామల గ్రామానికి చెందిన పెండేకంటి వెంకటసుబ్బయ్య 1984వ సంవత్సరంలో బనగానపల్లె లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి పేద,మధ్య తరగతి కుటుంబాల పిల్లలను చదివించి ఉన్నత స్థాయిలో చూడాలనే ఆకాంక్షతో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి నాణ్యమైన చదువుని అందించాలని ఆకాంక్షతో ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలోని ఫోర్త్ క్లాస్ స్టాఫ్ అందరికీ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసులు,ప్రిన్సిపాల్ రమణారెడ్డి కలిసి చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బురానుద్దీన్ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో నీట్ (యూజీ)2026 పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



### ప్రశాంత, శాంతియుత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** జిల్లాలో ఈనెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్-యూజీ) 2026 పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో నీట్ (యూజీ)2026 పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఎం.సూర్యారావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, నీట్ (యూజీ)2026 పరీక్ష ఈనెల 21వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో భీమవరంలో రెండు, తణుకులో రెండు, తాడేపల్లిగూడెంలో ఒక కేంద్రం ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలుగా భీమవరం డీఎన్ఆర్ పీజీ అటానమస్ కళాశాల, డీఎన్ఆర్ యూజీ అటానమస్ కళాశాల, తాడేపల్లిగూడెం ఎంఎంఎం అకాడమిక్ కాంప్లెక్స్, నిట్ కళాశాల, తణుకు పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జేఎస్ఎంఎల్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలోని 5 కేంద్రాలలో మొత్తం 2,475 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలలోకి ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య అనుమతిస్తారని, అనంతరం ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అందువల్ల అభ్యర్థులు సమయపాలన పాటిస్తూ ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న రోజున అన్ని పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్144 అమలు చేసి, అనధికార వ్యక్తులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద అంబులెన్సులు సిద్ధంగా ఉంచడంతో పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి శాఖ తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు, తాడేపల్లిగూడెం తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, తణుకు తహసీల్దార్ అశోక్ వర్మ, నిట్ ఎగ్జామ్స్ సూపరింటెండెంట్ దీపిక, జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ పద్మావతి, జడ్పీ బాలికల పాఠశాల సూపరింటెండెంట్ టి.వరలక్ష్మి, సిటీ కోఆర్డినేటర్ సిహెచ్. ఏడుకొండలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



## బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏఎస్పి జావళి



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 18:** నంద్యాల జిల్లా ఎస్పీ మందా జావళి గురువారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను ఏఎస్పీ పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పోలీసులకు సూచించారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను గురించి ఎస్ఐ జగన్మోహన్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సి బ్బంది పనితీరు, చేస్తున్న సేవలను గురించి ఏఎస్పి నేరుగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను గురించి ఏఎస్పి ఆరా తీశారు.

## వైసీపీ సభ్యునికి రోడ్డు ప్రమాదం పరామర్శించిన మాజీ శాసన సభ్యులు



**బనగానపల్లె జూన్ 18నందిపత్రిక** బనగానపల్లె మండలం రాళ్ళకొత్తూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ప్రసాద్ రోడ్డు ప్రమాదానికి గురి అయి గాయపడడంతో విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పరామర్శించారు సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి,అంబటి రవిరెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# విత్తనాలకు స్మార్ట్ కోటింగ్.. 30 శాతం వరకు అధిక దిగుబడి!

భారత వ్యవసాయ రంగంలో ఒక కీలకమైన మైలురాయి నమోదైంది. విత్తన నాణ్యతను మెరుగుపరిచి, పంట దిగుబడిని గణనీయంగా పెంచే లక్ష్యంతో 'స్మార్ట్ సీడ్ కోటింగ్' సాంకేతికతను భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ఆవిష్కరించింది. ఈ బయోపాలిమర్ ఆధారిత టెక్నాలజీ ద్వారా క్షేత్రస్థాయి ప్రయోగాల్లో 30 శాతం వరకు అదనపు దిగుబడి సాధించినట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ ఈ నూతన విధానాన్ని అభివృద్ధి చేసింది. ఈ సాంకేతికతలో భాగంగా విత్తనం చుట్టూ బయోపాలిమర్‌లతో కూడిన ఒక ప్రత్యేక పూతను వేస్తారు. ఇది విత్తనానికి అవసరమైన పోషకాలు, సూక్ష్మజీవులను అందిస్తూ, చీడపీడల నుండి రక్షణ కల్పించే కవచంలా పనిచేస్తుంది. దీనివల్ల విత్తనం త్వరగా మొలకెత్తడంతో పాటు వేర్లు బలంగా విస్తరిస్తాయి. తద్వారా పంట ప్రాథమిక దశలో ఎదురయ్యే ప్రతికూల వాతావరణ మార్పులను మొక్కలు సమర్థవంతంగా తట్టుకుంటాయి. తెలంగాణలో వేరుశనగ, సోయాబీన్ పంటలపై నిర్వహించిన ప్రయోగాల్లో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే దాదాపు 30 శాతం అధిక దిగుబడి నమోదైంది. అలాగే, దేశవ్యాప్తంగా మొక్కజొన్న, పత్తి, కంది, ఆవాలు వంటి వివిధ పంటలపై చేపట్టిన పరీక్షల్లో ఉత్పాదకత 12 శాతం నుండి 37 శాతం వరకు పెరిగినట్లు వెల్లడైంది.



వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులతో సతమత మవుతున్న రైతులకు ఈ సాంకేతికత ఎంతో ఆశాజనకంగా నిలుస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ నూతన టెక్నాలజీని దేశవ్యాప్తంగా రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో కలిసి పనిచేయడానికి ఐసీఏఆర్ సన్నాహాలు చేస్తోంది.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పై విజయోత్సవ సభ

**బనగానపల్లె జూన్ 18నందిపత్రిక** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 09:00 గంటలకు బనగానపల్లె పట్టణంలోని జీఎస్ఎస్ కళ్యాణ మండపంలో లి"విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని మంత్రి కార్యాలయం గురువారం తెలిపారు.

## భీమవరం నియోజకవర్గంలో రేపు జూన్ 19న నిర్వహించాల్సిన

# ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

### దివ్యాంగుల ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం జూన్ 27న నిర్వహణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 18, నంది పత్రిక** "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈ నెల జూన్ 19వ తేదీన భీమవరం నియోజకవర్గంలో నిర్వహించాల్సి ఉండగా, అనివార్య పరిపాలనా కార్యక్రమాల కారణంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జూన్ 19వ తేదీన ఉదయం భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న థీమాటిక్ యోగా కార్యక్రమంలో, అనంతరం డి.ఎన్.ఆర్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల అభివృద్ధి విజయాలను ప్రజలకు వివరించే సమగ్ర కమ్యూనికేషన్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో, అలాగే పెద్దఅమీరం గ్రామంలోని రాధాకృష్ణ కన్వెన్షన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన విజయాలపై నిర్వహించనున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం పాల్గొనాల్సి ఉన్నందున ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు.

అదేవిధంగా, ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే దివ్యాంగుల ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కూడా ఇదే కారణాల దృష్ట్యా జూన్ 19న నిర్వహించడం సాధ్యంకాకపోవడంతో రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల సమస్యలు, వినతులను స్వీకరించి పరిష్కరించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ నెల జూన్ 27వ తేదీ శనివారం నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు, దివ్యాంగులు ఈ మార్పును గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి చేశారు.

# పక్కా వివరాలు సేకరించండి

### - తహసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామాల్లో జరుగుతన్న ఎస్ఐఆర్ సర్వేలో వ్యక్తుల వివరాలను పక్కాగా సేకరించి తప్పులు లేకుండా చూడాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. గురువారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో జరుగుతున్న ఎస్ఐర్ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న ఓటరుజాబిత సవరణపై అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. అందులో భాంగానే ప్రతి ఇంటికి వెల్లి ఓటరు జాబితా ఫారమ్లను అందించామని వాటని సంబంధిత వ్యక్తులే తప్పులు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో తప్పులు దొర్లకుండా బీఎల్ఎలు పనిచేయాలన్నారు.

# రెండేళ్ల పాలన విజయోత్సవ కార్యక్రమానికి ఘనంగా ఏర్పాట్లు





### ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 18, నంది పత్రిక** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 19న పెదఅమీరం గ్రామంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ పలు సూచనలు చేశారు. సభా వేదిక (డయాస్), సీటింగ్ ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, స్త్రీశక్తి, విద్య, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన తదితర రంగాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వర్గాల వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ప్రాంగణాన్ని సభా ప్రాంగణం ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్. వెంకటేశ్వర్లుకు సూచించారు. అలాగే ఆర్టీసీ బస్సు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) ట్రాక్టర్, పీఎం అజయ్ ఆటోలు, స్వచ్ఛ రథం వంటి పథకాల ప్రదర్శన వాహనాలను సభాస్థలికి వెలుపల ప్రత్యేక ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటు ధరలో భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్‌కు సంబంధించిన ప్రత్యేక ప్రాంగణాన్ని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం పథకం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి కీలక పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి ప్రయోజనాలను కళ్లకు కట్టినట్లు చూపించేలా ఆకర్షణీయమైన నమూనాలు, ప్రతిరూపాలు, సమాచార స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్శకులు ప్రతి పథకం గురించి పూర్తి అవగాహన పొందేలా, అర్హతలు, దరఖాస్తు విధానం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలను స్పష్టంగా వివరించే సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సభకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డి పి ఆర్ ఓ టి.నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, హౌసింగ్ పీడీ జి. పిచ్చయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ యు.మంగపతిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

### అన్నదాతలకు రెండు లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేయాలి

### ఆత్మహత్య చేసుకున్న అన్నదాత కుటుంబానికి 7లక్షల రూపాయలు పరిహారం వెంటనే కుటుంబానికి చెల్లించాలి

### రైతాంగ సమస్యల పరిష్కారం కోసం 30న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**బనగానపల్లె జూన్ 18నందిపత్రిక** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాని సిపిఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు .గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఆవరణంలో గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ అన్నదాత సుఖీభవ కేవలం 20,000 రూపాయలు మాత్రమే రైతులకు జమ చేయడం జరిగిందని, మొంతా తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాయలసీమ ప్రాంతంలో బత్తాయి, దానిమ్మ బంగినపల్లి మామిడి పండ్లు పంటలు దిగుబడి తగ్గిందని ఈ రైతాంగాన్ని కీ నష్టపరిహారం చెల్లించడంలో, విఫలం అయ్యిందని, మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పిస్తామని మోసపూరిత హామీతో నేడు టన్నుకు ధర తగ్గించి నట్టేట ముంచిందన్నారు. వాణిజ్య పంటలు మిరప, పొగాకు , పత్తి పంటలు పండుక ధరలు లేక ఎకరాకు ఐదు నుంచి 8 లక్షలు నష్టపోతున్నారని వీటిని భరించలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఏం చర్యలు చేపట్టింది తెలపాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఒక్కసారైనా రెండు లక్షల లోపు పంటల రుణాలు మాఫీ చేయాలని అన్నారు.రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని చెప్పె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేయడం జరిగిందని ప్రజలకు ఆహార భద్రత కల్పించే రైతుల పంటల రుణాలు మాఫీ చేయడానికి మనసు రావడంలేదమని సిపిఐ పార్టీ తరపున విమర్శించారు. పర్యాటక ప్రాంతాల్లో మద్యం దుకాణాలను తొలగించాలని రాష్ట్రంలో గంజాయి కొకైన్ లాంటి మత్తు పదార్థాలను విచ్చలవిడిగా అమ్ముతున్నారని వెంటనే నిషేధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, కే భాస్కర్, జి నాగ రాముడు, నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, బనగానపల్లె , అవుకు సిపిఐ మండల కార్యదర్శిలు శివయ్య, నాగాంజనేయులు, మండల సమితి సభ్యులు శివ నాగయ్య, బాలయ్య, రైతులు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి.... ఎస్సై మల్లికార్జున.

**జూపాడు బంగ్లా, జూన్ :18 :(నంది పత్రిక):** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జూపాడు బంగ్లా ఎస్సై కే. మల్లికార్జున విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు కాలేజీ నందు ర్యాగింగ్ బాల్య వివాహాలపై మాదకద్రవ్యాల వాడకంపై విద్యార్థి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కె. మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు యాంటీర్యాగింగ్,బాల్యవివాహాలు, ఫోక్స్ చట్టం, సైబర్ నేరాలు రహదారి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల కలిగే హానిక రమైన ప్రభావాలు జ్ఞాపక శక్తి మరియు ఏకాగ్రత తగ్గిపోవడం, చదువులో వెనకబడడం, శారీరిక మరియు మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో సంబంధాలు దెబ్బ తినడం ఆర్థిక సమస్యలు మరియు నేరా ప్రవర్తనకు దారి తీయడం జరుగుతుంది అన్నారు. వ్యసనానికి గురై జీవిత లక్ష్యాలను,చెడు అలవాట్లు ఉన్న స్నేహితుల ప్రభావానికి లోను కాకూడదు, విద్యార్థులు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం విద్యలో మంచి ఫలితాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కుటుంబం మరియు సమాజంలో గౌరవం ఉండాల న్నారు. శక్తి యాప్ నెంబర్ 7993485111 ఫోన్ చేసి మీ గ్రామంలో బాల్యవిహాలు చిన్నపిల్లలపై నేరాలు జరిగినచో 1098 ఫిర్యాదు చేయాలి. పోక్స్ కేసులపై అవగాహన కల్పించి ఉమెన్ వెల్ఫేర్ హెల్పర్ 181 ఎమర్జెన్సీ 100 112 లకు కాల్ చేయాలని కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీస్ సిబ్బంది చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని భయం విడిసి ఏ సమస్య ఫిర్యాది చేయాలని ఎస్ఐ కె. మల్లికార్జున తెలిపారు.




## బదిలీపై వెళ్లిన మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి. జయలక్ష్మికి ఘన సత్కారం



**మహానంది జూన్ 18 (నంది పత్రిక):–** మహానంది ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్‌గా విధులు నిర్వహిస్తున్న డా. వి. జయలక్ష్మి పదోన్నతి పొంది అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక పరిశోధన స్థానం డా.ఎల్. ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై డా. వి.జయలక్ష్మి సేవలను కొనియాడారు.అనంతరం పలువురు అధ్యాపకులు, సిబ్బంది మరియు ఆహ్వానితులు మాట్లాడుతూ, ఆమె నాయకత్వంలో కళాశాలలో చేపట్టిన విద్యా, పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమాలు విశేష ఫలితాలను సాధించాయని పేర్కొన్నారు.విద్యార్థుల అభివృద్ధి, సంస్థ ప్రగతి మరియు వ్యవసాయ రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు.డా. వి. జయలక్ష్మి గారు తన పదవీకాలంలో అందించిన సహకారానికి కళాశాల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆమె తన నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### టెలిగ్రామ్ ఒక కొత్త డార్క్ వెబ్.. సైబర్ క్రైమ్స్‌కు అడ్డా: హైకోర్టుకు తెలిపిన కేంద్రం

మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ ఒక 'కొత్త డార్క్ వెబ్'గా రూపాంతరం చెందిందని, సైబర్ నేరగాళ్లు, ఉగ్రవాదులు, పరీక్షల అక్రమాలకు పాల్పడే ముఠాలకు ఇది అడ్డాగా మారిందని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టుకు విన్నవించింది.

# రాష్ట్ర హోం మంత్రి అనితమ్మకు వైసిపి క్షమాపణలు చెప్పాలి.

### వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

### టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కాటే పోగు నాగ సురేష్.

**నందికొట్కూరు జూన్ 18 ( నంది పత్రిక)** రాష్ట్ర హోం మంత్రి అనిత పై వైసిపి నేత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వైసిపి నేతల అహంకారితనానికి, మహిళల పట్ల గౌరవం లేదనడానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని, దళితులైన అనితమ్మ హోం మంత్రిగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో శాంతిభద్రతల పరిరక్షణ కు చేస్తున్న కృషి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడడం వైసిపి నాయకులు దళితులమరియు మహిళల పట్ల ఎలాంటి చిత్త శుద్ధి ఉందో స్పష్టంగా అర్థం అవుతుందని తక్షణమే హోంమంత్రికి వైసిపి బహిరంగ క్షమాపణ చెప్పాలని , గుడివాడ అమర్నాథ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, టిడిపి నాయకులు కే నాగ సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర హోం మంత్రి అనిత పై వైసిపి నేత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నందికొట్కూర్ టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, యువ నాయకులు కాటపోగు నాగ సురేష్, కుమార్ రాజా లు పత్రికా ప్రకటనలో తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో దళితుల పట్ల దురాగతాలు దౌర్జన్యాలకు పాల్పడిన ఘటనలు అనేకమని ఆరోపించారు గత ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పిన వారిలో ఎలాంటి సత్ప్రవర్తన కనపడడం లేదని,వైసీపీ నాయకులకు దళితులు ఉన్న మరియు సమాజంలో మహిళల అన్న వారికి ఏమాత్రం గౌరవం లేదని దళితుల ఎదుగుదల ఓర్వలేకే అనుచిత వ్యాఖ్యలకు దిగుతున్నారని ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శించారు. వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పై చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఖండించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇకనైనా వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు గుడివాడ అమర్నాథ్ తక్షణమే మహిళా లోకానికి మరియు రాష్ట్ర హోంమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.



# గాజులపల్లిలో వినూత్న ఉద్యాన పంటల సాగును పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి





## అధిక ఆదాయాన్ని అందించే హార్టికల్చర్ పంటల వైపు రైతులు మళ్లాలి

## నీటి సంరక్షణకు ఫామ్ పాండ్లు, ఆధునిక సాగు విధానాలను విస్తృతంగా అమలు చేయాలి

**మహానంది, జూన్ 18 (నంది పత్రిక):–** జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంపొందించడంతో పాటు రైతుల ఆదాయాన్ని అధికం చేసే వినూత్న సాగు విధానాలను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పలు ఉద్యాన పంటల తోటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి రైతులు అనుసరిస్తున్న ఆధునిక సాగు పద్ధతులు, నీటి సంరక్షణ చర్యలు, అంతర పంటల సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతు హుస్సేన్ రెడ్డి సాగు చేస్తున్న గులాబీ తోటను కలెక్టర్ పరిశీలించారు. సుమారు నాలుగు ఎకరాల్లో సాగవుతున్న ఈ తోటలో పీఎండీఎస్ మరియు మల్చింగ్ పద్ధతులను అమలు చేయడం ద్వారా నేలలో సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నట్లు రైతు వివరించారు. ఈ తోటలో 'అర్కా సవి' అనే కొత్త రకం గులాబీ వెరైటీని సాగు చేయడం విశేషమని ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్ విధానంలో బంతి పంట సాగును కూడా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో లబ్ధి పొందిన కమ్యూనిటీ ఫామ్ పాండ్‌ను పరిశీలించారు. సుమారు ఒక కోటి లీటర్ల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగిన ఈ ఫామ్ పాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.7 లక్షల వరకు సబ్సిడీ అందించినట్లు ఉద్యానశాఖ అధికారులు వివరించారు. నీటి కొరత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫామ్ పాండ్లు ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే అరటి తోటలో అమలు చేస్తున్న మల్టిపుల్ క్రాపింగ్ విధానాన్ని పరిశీలించారు. అరటి, ఆయిల్ పామ్ మరియు పీఎండీఎస్ విధానాల సమ్మేళనంతో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు మెరుగైన ఆదాయం పొందుతున్న తీరును తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతులు లక్ష్మయ్య, మురళి సాగు చేస్తున్న తోటలను కూడా కలెక్టర్ సందర్శించారు. అక్కడ మామిడి, అవకాడో, అరటి పంటలను సమ్మిళితంగా సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అవకాడోలో తొలిసారిగా సాగు చేస్తున్న 'బల్బ్' రకాన్ని పరిశీలించి దాని సాగు అవకాశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా తోటలో పెంచుతున్న మల్బరీ చెట్లను, తినదగిన మల్బరీ పండ్లను కూడా పరిశీలించి రైతుల ప్రయోగాత్మక సాగు విధానాలను అభినందించారు. అదేవిధంగా గాజులపల్లి గ్రామానికి చెందిన రైతు హుస్సేన్ తన పొలంలో చేపడుతున్న యాపిల్ సాగును పరిశీలించిన కలెక్టర్, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త పంటలను ప్రయోగాత్మకంగా సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఆయనను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ పంటలతో పోలిస్తే అధిక ఆదాయం అందించే ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో కొత్త రకాల పంటల సాగును ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా అత్యవసర పరిస్థితుల్లో లైఫ్ సేవింగ్ ఇరిగేషన్ అందించి పంటలను సంరక్షించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.





## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 18 నంది పత్రిక** మాజీ ఎమ్మెల్సీ కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .మాజీ ఎమ్మెల్సీ గంగుల జన్మదినం పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు గంగుల రామిరెడ్డి , శివ నాగిరెడ్డి, గుబగుండం వెంకటసుబ్బారెడ్డి , సీనియర్ న్యాయవాది అశ్వత్ రెడ్డి , సోమశేఖర్ రెడ్డి, ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ హుస్సేన్ బాషా, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ కూలూరు నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ,నరసింహులు, భాస్కర్ రెడ్డి ,రాజగోపాల్ రెడ్డి , కొత్తూరు సునీల్, పడకండ్ల భాస్కర్ రెడ్డి, ముత్యాలపాడు బాబు దామోదర్ రెడ్డి, బబ్లు, మాదం చెన్నయ్య, ధనుంజయ, గుర్రప్ప, సిద్ధనాగులు కార్యకర్తలు అభిమానులు కలసి జన్మదిన కేకును కట్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అనాధ ఆశ్రమలలో అనాధలకు అన్నదానం చేశారు.

## రెండేళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న "అభివృద్ధి – సంక్షేమ విజయోత్సవ" కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం పెద్దఅమీరం గ్రామంలోని రాధాకృష్ణ కన్వెన్షన్‌లో స్వయంగా పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నందున అన్ని ఏర్పాట్లు సమన్వయంతో, పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్న కలెక్టర్, అతిథుల రాకపోకలు, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రత, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ శాఖకు సంబంధించిన విజయాలు, పథకాల అమలు, లబ్ధిదారుల వివరాలు, అభివృద్ధి పనులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సమాచార ప్రదర్శనలు ఆకర్షణీయంగా, సమాచార ప్రధానంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తహసిల్దార్లు రావి రాంబాబు, సింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి భంగం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

## కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 18 నంది పత్రిక** తిరుపతి నగరంలో ప్రజారోగ్యానికి భంగం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తిరుపతి నగరంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించుటకు గాను ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు మరియు ఇతర ఆహార వ్యాపార సంస్థల యజమానులు నిర్వాహకులకు జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి సూచనల మేరకు పలు నిబంధనలను, జాగ్రత్తలను తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని అన్ని హోటల్లు రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో, రెసిడెన్షియల్ స్కూలు, హాస్టల్స్, నర్సింగ్ హాస్టల్స్, ఆహార పదార్థాలు విక్రయించు వీధి వ్యాపారులు, బార్ అండ్ రెస్టారెంట్లు, సినిమా థియేటర్లు, మెస్సులు, ఐస్ క్రీమ్ పార్లర్లు, మాంసం, చేపలు విక్రయ కేంద్రాలు మరియు ఇతర ఆహార పదార్థాల వ్యాపార సంస్థల యజమానులు తాము సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఆహార భద్రత, పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఆహార పదార్థాల నిలువ తయారీ అమ్మకము భుజించు ప్రదేశం మరియు విక్రయంలలో పరిశుభ్రత పాటించాలి పచ్చి ఆహార పదార్థాలను వండిన ఆహార పదార్థాలతో కలిపి నిలువ చేయరాదు మరియు వండిన ఆహార పదార్థాలను సరియైన పద్ధతిలో నిలువ ఉంచాలి. ఎక్కువ కాలం నిలువ ఉంచారాదు. కలుషితమైన, పాడైన గడువు ముగిసిన లేదా మానవ వినియోగానికిఅనర్హమైన ఆహార పదార్థాలను నిల్వ చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ లో ప్యాకింగ్ చేయడం, సింగల్ యుస్ ప్లాస్టిక్ వినియోగించడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం పూర్తిగా నిషేధించడం అయినది మరియు మానవ విని యోగం ప్యాకింగ్ చేయబడిన వాటిపై లేబుల్స్, తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా ముద్రించవలెను. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం అనుసరించి మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారులు నగరంలోని ఆహార వ్యాపార సంస్థలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించనున్నారు. తనిఖీలలో అపరిశుభ్రమైన వంటశాలలు, స్టోర్ రూములు, వినియోగించేహాలు అపరిశుభ్రంగా ఉండడం, పాడైన మాంసం, పాడైనఆహార పదార్థాలు చెత్తచేదారం పేరుకుపోయి ఉండడం, వ్యర్థాలను తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాలుగా వేరు చేయక విచ్చలవిడిగా పారవేయడం బొద్దింకలు, ఎలుకలు, పురుగులు ఉండటం, గాలి, వెలుతురు సరిగా లేకపోవడం, మురికినీటి సమస్యలు, ఆహార భద్రతా నిబంధన ఉల్లంఘనల పై చర్యలు గుర్తించిన పక్షంలో సంబంధిత సంస్థలపై, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొనబడునని, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలనుండి మున్సిపల్ కార్పొరేషన్ చట్టాల ప్రకారం, ఆహార పదార్థాల స్వాధీనం, నోటీసులు జారీ, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయడం, తాత్కాలికంగా మూసివేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేయబడునని హెచ్చరించడం అయినది మానవ వినియోగానికి త్రాగుటకు, వంట తయారీకి పరిశుభ్రమైన నీటిని వినియోగించాలి, వ్యాపార సంస్థలలో మరుగుదొడ్ల సౌకర్యం, ప్రథమ చికిత్స కిట్స్ ఏర్పాటు చేయాలి, ప్రజలకు ఆహార పదార్దాలు సరఫరా చేయునప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అన్ని వ్యాపార సంస్థలు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మరియు మున్సిపల్ నిబంధనలను కచ్చితంగా పాటించి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## మొహరం వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి



**మహానంది జూన్ 18 (నంది పత్రిక):–** మహానంది మండలం లోని వివిధ గ్రామాల్లో మొహరం వేడుకలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి కోరారు.మండలంలోని బొల్లవరం ఇతర గ్రామాల్లో ఎస్సై గురువారం పర్యటించి ఆయా గ్రామాల ప్రజలకు మొహరం సందర్భంగా పాటించాల్సిన విధి విధానాలను వివరించారు.ఏ ఏ గ్రామాల్లో ఎప్పుడు నుండి మొహరం వేడుకలు ప్రారంభమవుతాయి,ఎప్పుడు ముగుస్తాయి అనేది తమకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు.డీజే లు, లౌడ్ స్పీకర్లు, తదితర వాటి వినియోగంపై పరిమితులు ఉన్నాయన సంగతులు నిర్వాహకులు గమనించాల్సి ఉంటుందన్నారు.చట్టాన్ని అతిక్రమించి ఉల్లంఘనలకు పాల్పడిన, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు: కవిత




తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com